
ఇంటర్నేషనల్ కలెక్టివ్
ఇన్ సపోర్టు ఆఫ్ ఫిష్ వర్కర్సు

# ఆహార భద్రత మరియు పేదరిక నిర్మూలన దృష్ట్యా చిన్నతరహా మత్స్యపరిశ్రమల సుస్థిర అభివృద్ధి సాధనకు స్వచ్ఛంద మార్గదర్శక సూత్రాలు

**(In Telugu)**



Published by arragement with the Food and Agriculture Organization of the United Nations (FAO) by the International Collective in Support of Fishworkers

# ఆహార భద్రత మరియు పేదరిక నిర్మూలన దృష్ట్యా చిన్నతరహా మత్స్యపరిశ్రమల సుస్థిర అభివృద్ధి సాధనకు స్వచ్ఛంద మార్గదర్శక సూత్రాలు

ఇంటర్నేషనల్ కలెక్టివ్ ఇన్ సపోర్టు ఆఫ్ ఫిష్ వర్కర్సు (ఐసియస్ఎఫ్)
55 కాలేజిరోడ్, చెన్నై - 600 006, ఇండియా
ఫోన్ : (91) 44-28275303, ఫ్యాక్స్ : (91) 44-28254457
ఇమెయిల్ : ఐసియస్ఎఫ్@ఐసియస్ఎఫ్.నెట్
వెబ్ : డబ్లియు.డబ్లియు.డబ్లియు.ఐసియస్ఎఫ్.నెట్

ICSF 2015

ఈ కార్యక్రమము ఐక్యరాజ్యసమితికి చెందిన ప్రపంచ ఆహారసంస్థ (ఎఫ్.ఎ.ఓ), **వాలంటరీ గైడ్‌లైన్స్ ఫర్ సెక్యూరింగ్ సస్టేనబుల్ స్మాల్ స్కేల్ ఫిషరీస్ ఇన్ ది కంటెక్స్ట్ ఆఫ్ ఫుడ్ సెక్యూరిటీ అండ్ పావర్టీ ఎరడికేషన్** పేర, ఇంగ్లీషులో ప్రథమములో ముద్రించియున్నది. దానిని ఇంటర్నేషనల్ కలెక్టివ్ ఇన్ సపోర్ట్ ఆఫ్ ఫిష్ వర్కర్స్ తెలుగులో అనువాదమునకు ఏర్పాటు చేసినది. దీనిలో అసందర్భ విషయములు ఉన్నట్లు గుర్తించిన పక్షంలో మూలభాష (ఇంగ్లీషు) మాత్రమే ప్రామాణికము.

ఈ సమాచార ఫలతాలలో తెలపబడిన హోదాలు, విషయ సమర్పణలలో వివిధ దేశాలు, భూభాగాలు, పట్టణాలు, ప్రాంతాలు, వాని అధికారులు, సరిహద్దులు సవరించగల అధికారులు ఎవరికినీ, న్యాయ చట్టపర విషయాలు, అభివృద్ధి స్థాయిలకు, ఐక్యరాజ్యసమితికి చెందిన ప్రపంచ ఆహార సంస్థ (ఎఫ్.ఎ.ఒ) ఎటువంటి అభిప్రాయాలు సూచించుటలేదు. పేటెంటెడ్ అయినప్పనటికీ, కానప్పటికీ, ఒకే స్వభావముగల వివిధ ప్రాధాన్యతాక్రమాలు తెలియపరచ నప్పటికీ, ఎఫ్.ఎ.ఒ ప్రమాణీకరించినను లేదా శ్లాఘించిననూ, నిర్ణీత సమాజములు లేదా తయారీదార్ల ఫల సాయములను ఉదహరించుట సూచించబడుటలేదు. ఈ సమాచారక్రమ ములో ప్రకటితమగు అభిప్రాయాలు రచయిత(లు)వే. ఎఫ్.ఎ.ఒ వారి ఆలోచనలు, విధానాలు ఎంతమాత్రమూ ప్రతిభింబించవు.

ISBN 978-93-8082-42-8

© ICSF 2015

అనువాదం :

ఎస్.బి. శర్మ మరియు ఎల్. మల్లిక్

ప్రచురణ :

ఇంటర్నేషనల్ కలెక్టివ్ ఇన్ సపోర్టు ఆఫ్ ఫిష్ వర్కర్సు (ఐసియస్ఎఫ్)
55 కాలేజిరోడ్, చెన్నై - 600 006, ఇండియా
ఫోన్ : (91) 44-28275303, ఫ్యాక్స్ : (91) 44-28254457
ఇమెయిల్ : ఐసియస్ఎఫ్@ఐసియస్ఎఫ్.నెట్
వెబ్ : డబ్లియు.డబ్లియు.డబ్లియు.ఐసియస్ఎఫ్.నెట్

ప్రపంచ వ్యాప్తంగావున్న మత్స్య కార్మికుల జీవన ప్రమాణాలను
మెరుగుపరచడం కోసం అవిశ్రాంతంగా కృషిచేసిన,
అలాగే ఈ మార్గదర్శక సూత్రాల
రూపకల్పనకు అమూల్యమైన తోడ్పాటును
అందించిన చంద్రికా శర్మ గారికి ప్రత్యేక ధన్యవాదములు.

# ముందుమాట

ఆహారభద్రత మరియు పేదరిక నిర్మూలన దృష్ట్యా చిన్న తరహా మత్స్య పరిశ్రమ సుస్థిరాభివృద్ధి సాధనకు స్వచ్ఛంద మార్గదర్శక సూత్రాలు (యస్సెస్సె ఎఫ్ మార్గదర్శకాలు), తొలిసారి ప్రపంచవ్యాప్తంగా ఆమోదం పొందిన సాధనాలు. ఇప్పటివరకు తరచు నిర్లక్ష్యానికి గురౌతు, అధిక ప్రాధాన్యత గల చిన్నతరహా మత్స్య పరిశ్రమ రంగానికి వీనిని పూర్తిగా అంకిత పరచబడుతున్నాయి.

స్థానిక, సాంప్రదాయాలు, విలువలలో చిన్నతరహా మత్స్య పరిశ్రమ రంగం బలంగా విస్తరించబడివుంది. ఎక్కువ చిన్న తరహా మత్స్య పరిశ్రమలు స్వయం ఉపాధి కలిపిస్తూ, వారి వారి కుటుంబాలకు, ఇతర ప్రజలకు ప్రత్యేకముగా ఉపయోగించుకొనుటకు చేపలను అందిస్తున్నవి. ఈ రంగంలో మహిళలు, ప్రత్యేకముగా చేపలు పట్టిన తరువాత, చక్కబెట్టి, ఒబ్బిడి చేసే పనులలో ముఖ్యమైన భాగస్వములుగా ఉన్నారు. 90 శాతం ప్రజలు చిన్న తరహా మత్స్య పరిశ్రమ రంగములో చేపలు పట్టడంలో ప్రత్యక్షంగా ఆధారపడుతున్నట్లు అంచనాలు తెలుపుతున్నాయి. అందువల్ల చిన్నతరహా మత్స్య పరిశ్రమ, ఆహార, పౌష్టికాహార భద్రత, ఉపాధి, ఇతర పలు రకాల ప్రయోజనాలతో స్థానికముగా ఆర్థిక వనరులు కలిపిస్తూ, ఆర్థిక సామాజికాభివృద్ధికి పరికరంగా సేవలందిస్తున్నప్పటికీ, తీర ప్రాంత ప్రజల జీవనాధారాలు అణచివేతలో ఉన్నాయి.

చిన్నతరహా మత్స్య పరిశ్రమ సమస్యల పరిష్కారము చూపు, అందరికి ఆమోదమైన నియమాలు, మార్గదర్శకాలతో కూడిన అంతర్జాతీయ సాధనాలు అవసరము ఉన్నందున మార్గదర్శకాల తయారీ ఆలస్యమైనది. బాధ్యతాయుత మత్స్య పరిశ్రమకొరకు ప్రవర్తనా నియమావళికి యస్సెస్సెఫ్ మార్గ దర్శకాలు అనుబంధముగా ఉండగలవు. ఐక్యరాజ్య సమితి కన్వెంషన్ సంబంధించిన సముద్రపు వేటల నిబంధనలు (లా ఆఫ్ దిసీ) చాల విస్తారమైన గుర్తింపుతో అమలుపరచబడుతున్న మత్స్య పరిశ్రమ సాధనాలు. జాతీయ ఆహార భద్రత దృష్ట్యా, భూస్వామ్యము, మత్స్య, అటవీ రంగాల బాధ్యతాయుత పాలనలకు తయారైన మార్గదర్శక సూత్రాలు, జాతీయ ఆహార భద్రత దృష్ట్యా తగినంత ఆహారం పొందు హక్కుకు సంబంధించిన మార్గదర్శకాలు, వ్యవసాయం, ఆహార క్రమాలకు పెట్టుబడి సూత్రాలు మున్నగు వానికి ఈ యస్సెస్సెఫ్ మార్గదర్శకాలకు సంబంధం ఉంది. ఈ సాధకాలలాగే యస్సెస్సెఫ్ మార్గదర్శకాలకు మానవ హక్కులు పొందుటలో, బలహీన మరియు అణచివేతకు గురికాబడ్డ వర్గాల అవసరాలు పొందుటలో ఎక్కువ ప్రాధాన్యత పొందగలవు.

యస్సెస్సెఫ్ మార్గదర్శకాలు, ఎఫ్ఏఓ కమిటీ ఆన్ ఫిషరీస్ (కోఫి) ఇరవైతొమ్మిది, ముప్ప య్యవ సమావేశపు సిఫార్సుల మేరకు, క్రింది స్థాయినుండి, ఉన్నతస్థాయివరకు భాగస్వామ్య అభివృద్ధి పద్ధతిలో వృద్ధిపరచబడ్డాయి. 2010-2013 సం॥ల మధ్య, ఎఫ్ఏఓ సులభతర ప్రాపంచీ కరణ పద్ధతి చేపట్టింది. ఇందు ప్రభుత్వ ప్రతినిధులు, వారికి సంబంధించిన సంస్థలు, పరిశోధకులు,

అభివృద్ధి భాగస్వాములు, తదితర పాత్రదారులు మొత్తం 120 దేశాలు, 6 ప్రాంతాలు, 20 పౌర సమాజ సంస్థలకు చెందిన మొత్తం నాలుగువేలమంది ప్రతినిధులు ప్రాపంచీకరణ పద్ధతిలో చేరారు వారు జాతీయస్థాయి సంప్రదింపుల సమావేశాలు నిర్వహించారు. ఈ సంప్రదింపుల పర్యవశానమే ఎఫ్ఏఓ సాంకేతిక విచారణకు మూలము. ఎఫ్ఏఓ సాంకేతిక విచారణలు మే 2013, ఫిబ్రవరి 2014లో జరిపి, అంతిమ మూల ప్రతికి ఆమోదము తెలిపారు. 2014 జూన్‌లో కమిటీ ఆన్ ఫిషరీస్ (కోఫీ), తమ 31వ సమావేశములో యస్సెస్సెఫ్ మార్గదర్శకాలు బలపరచుట ద్వారా భద్రతాయుత, స్థిర మత్స్య పరిశ్రమ సాధించుటలో ప్రాచుర్య పొందింది.

ఎఫ్ఏఓ నూతన వ్యూహ రచనా విధానంలో, ఆకలి బాధలు తొలగించి సుస్థిరాభివృద్ధి సాధించుటకు సంస్థయొక్క దృష్టి సారించేందుకు యస్సెస్సెఫ్ మార్గదర్శకాలు ప్రధాన సాధనాలు కాగలవు. అన్ని స్థాయిల్లో సంభాషించుటకు, విధానక్రమాలలో ఇవి మార్గదర్శకాలు కాగలవు. అన్ని స్థాయిలలో చర్యలు చేపట్టుటకు, ఆహారభద్రత, పేదరిక నిర్మూలనలు సాధించుటలో ఈ రంగానికి పూర్తి సహాయకారికాగలవు. యస్సెస్సెఫ్ మార్గదర్శకాలు ఆచరణకు తెచ్చే బాధ్యత ఎఫ్ఏఓ సభ్యులు, తదితర భాగస్వాములపై ఉంది.

యసెస్సెఫ్ మార్గదర్శకాలు అమలుకు ఎఫ్ఏఓ కట్టుబడి ఉంటుంది. ప్రభుత్వము, చిన్నతరహా మత్స్యకారులు, మత్స్యకార్మికులు, వారి సంస్థలు, పౌరసంఘాల సంస్థలు, పరిశోధన మరియు విద్యాలయాలు, వ్యక్తిగత రంగం, దాతృత్వ సమాజాలు వంటి పాత్రధారులు ఆహారభద్రత పేదరిక నిర్మూలన దృష్ట్యా ఆధారపడదగ్గ చిన్న తరహా పరిశ్రమ మార్గపు నిరంతర సమన్వయానికి ఎఫ్ఏఓ ఎదురుచూస్తోంది.

జోస్ గ్రేజియానో డా శిల్వ

**ఎఫ్ఏఓ డైరెక్టరు జనరల్**

# విషయ సూచిక


ముందుమాట v

సంక్షిప్త పదాల పరిపూర్ణ (Acronyms) వివరణ viii

ఉపోద్ఘాతము ix

## విభాగం 1

### పరిచయం

1. ఉద్దేశ్యాలు 1
2. మార్గదర్శక సూత్రాల ప్రవృత్తి మరియు పరిధి 1
3. మార్గనిర్దేశక నియమాలు (గైడింగ్ ప్రిన్సిపుల్స్) 3
4. ఇతర అంతర్జాతీయ సాధనాల(instruments)తో సంబంధం 5

## విభాగం 2

### బాధ్యతాయుతమత్స్యపరిశ్రమలు మరియు సుస్థిర అభివృద్ధి

5. చిన్నతరహా మత్స్యపరిశ్రమలు & వనరుల యాజమాన్య హక్కుల నిర్వహణ 7
   - 5 A. హక్కుల బాధ్యతాయుత పాలన (గవర్నెన్స్ ఆఫ్ టెన్యూర్) 7
   - 5 B. వనరుల సుస్థిర నిర్వహణ 9
6. సామాజిక అభివృద్ధి, ఉద్యోగం మరియు గౌరవప్రదమైన పని 11
7. మత్స్యపరిశ్రమలోని సాంప్రదాయ చేపలవేట తదుపరి కార్యక్రమాలు & వర్తకం 15
8. లింగపరమైన సమానత్వం (జెండర్ ఈక్వాలిటీ) 18
9. ప్రకృతి విపత్తులు మరియు వాతావరణ మార్పులు 19

## విభాగం 3

### సానుకూల వాతావరణం & సహకారాత్మక అమలుకు హామీ

10. విధానపరంగా సామరస్యం, సంస్థాగతంగా సమన్వయం మరియు సహకారం 23
11. సమాచారం, పరిశోధన మరియు భావప్రసారం(కమ్యూనికేషన్) 24
12. సామార్ధ్యాల అభివృద్ధి (కెపాసిటీ డెవలప్మెంట్) 27
13. అమలుకు సహకారం మరియు నియంత్రణ(పర్యవేక్షణ) 28

## సంక్షిప్త పదాల పరిపూర్ణ (Acronyms) వివరణ

**సి.సి.ఎ. (CCA)**
వాతావరణ పరివర్తన అనుగుణ్యత/సర్దుబాటు

**సి.ఇ.డి.ఎ.డబ్ల్యు.(CEDAW)**
మహిళలకువ్యతిరేకంగాఅన్నిరకాల వివక్షతలర్మూలనకుసంబంధించిన సదస్సు

**సి.ఎస్.ఒ.(CSO)**
పౌర సమాజ వ్యవస్థ

**డి.ఆర్.ఎం. (DRM)**
ప్రకృతి విపత్తుల నిర్వహణ

**ఇ.ఎ.ఎఫ్.(EAF)**
మత్స్యపరిశ్రమకు పర్యావరణ వ్యవస్థ అనుకూల విధానం

**హెచ్.ఐ.వి./ఎయిడ్స్ (HIV/AIDS)**
హ్యూమన్ ఇమ్యునోడెఫిషియన్సీ వైరస్/ఎక్వయిర్డ్ ఇమ్యునోడెఫిషియన్సీసింద్రోమ్

**ఐ.సి.ఇ.ఎస్.సి.ఆర్. (ICESCR)**
ఆర్థిక, సామాజిక మరియు సంస్కృతిక హక్కులపై అంతర్జాతీయ సదస్సు

**ఐ.జి.ఒ. (IGO)**
అంతర-ప్రభుత్వాల వ్యవస్థ/సంస్థ

**ఐ.ఎల్.ఒ. (ILO)**
అంతర్జాతీయ కార్మిక సంస్థ

**ఐ.ఎం.ఒ. (IMO)**
అంతర్జాతీయ సముద్రసంబంధ సంస్థ

**ఐ.యు.యు. (IUU-fishing)**
అన్యాయమైన, నివేదించబడని మరియు నియంత్రించబడని చేపలవేట

**ఎం.సి.ఎస్. (MCS)**
నిర్వహణ, నియంత్రణ & పర్యవేక్షణ

**ఎన్.జి.ఒ. (NGO)**
ప్రభుత్వేతర /సామాజిక సేవా సంస్థ

**రియో +20(Rio+20)**
సుస్థిరాభివృద్ధి పై ఐక్యరాజ్య సమితి సదస్సు

**ది కోడ్ (The Code)**
బాధ్యతాయుతమైన పరిశ్రమ కొరకు ప్రవర్తనా నియమావళి

**యు.ఎన్. (UN)**
ఐక్యరాజ్య సమితి

**యు.ఎన్. డ్రి (UN DRIP)**
ఆదిమతెగల/ప్రజల హక్కుల పై ఐక్యరాజ్య సమితి ప్రకటన

**యు.ఎన్.ఎఫ్.సి.సి.సి. (UNFCCC)**
వాతావరణ పరివర్తన పై నియమాల కొరకు ఐక్యరాజ్య సమితి సదస్సు

**డబ్ల్యు.టి.ఒ. (WTO)**
ప్రపంచ వాణిజ్య సంస్థ

# ఉపోద్ఘాతము

**ఆహార భద్రత మరియు పేదరిక నిర్మూలనల దృష్ట్యా చిన్నతరహా మత్స్యపరిశ్రమలసుస్థిరఅభివృద్ధి సాధనకు ఈ స్వచ్ఛంద మార్గదర్శక సూత్రాలు,బాధ్యతాయుతమైన మత్స్యపరిశ్రమల ఏర్పాటుకు ఎఫ్.ఎ.ఒ. రూపొందించిన ప్రవర్తనా నియమావళి -1995 (The code) కి అనుబంధంగా అభివృద్ధి చేయబడ్డాయి. ఈ కోడ్ లోని ఆయా సూత్రాల మరియు నిబంధనల సమగ్ర సారాంశమును దృష్టిలో పెట్టుకొని, చిన్న తరహా మత్స్య పరిశ్రమల అభివృద్ధికి మరింత మద్దతును, మార్గ దర్శకత్వమును అందించుటకు ఇవి అభివృద్ధిచేయబడ్డాయి. అదేవిధంగా,ఇప్పటికే ఎంతో ముఖ్య పాత్రను కలిగివున్న ఈ చిన్న తరహా మత్స్య పరిశ్రమలను మరింత వెలుగులోనికి తేవడానికి, గుర్తింపునకు మరియు విస్తరణకు అవసరమైన సహకారాన్ని అందించే ఉద్దేశ్యంతో ఆకలి మరియు పేదరికాల నిర్మూలనకు జాతీయ మరియు అంతర్జాతీయ స్థాయి ల్లో కృషికి తోడ్పడే ఉద్దేశ్యంతో ఈ మార్గ దర్శక సూత్రాలు (గైడ్ లైన్స్) రూపొందించబడ్డాయి. ఈ గైడ్ లైన్స్ బాధ్యతాయుతమైన మత్స్యపరిశ్రమల అభివృద్ధికి మరియు సుస్థిర సామాజిక, ఆర్థిక అభివృద్ధికి ముఖ్యంగా బడుగు, బలహీన వర్గాల ప్రజల ప్రయోజనాలను ఒక మానవ హక్కుల ప్రాతిపదికన సంరక్షించడంతో పాటు చిన్న తరహా మత్స్య పరిశ్రమలు, మత్స్యకార్మికులు,సంబంధిత కార్యకలాపాలపై ప్రత్యేకశ్రద్ధ పెట్టడం ద్వారా ప్రస్తుత మరియు భవిష్యత్తు తరాల ప్రయోజనాలను కాపాడడానికి కూడా ఎంతో తోడ్పడతాయి. ఈ గైడ్ లైన్స్ ప్రవృత్తి రీత్యా స్వచ్ఛందమైనవి కావడం, పరిధి విషయంలో అంతర్జాతీయ స్థాయిని, ముఖ్యంగా అభివృద్ధి చెందుతున్న దేశాలపై ప్రత్యేక శ్రద్ధను కలిగివుండడం ఎంతో గమనార్హం.**

చిన్న తరహా మరియు సంప్రదాయబద్ధమైన (వృత్తిపరమైన) మత్స్యపరిశ్రమలో ఆయా దశలలో - చేపల వేటకు ముందు, వేట సమయంలో, వేట తరువాత సంబందిత స్త్రీలు, పురుషులు నిర్వహించే విలువలతో కూడిన వివిధ రకాల కార్యకలాపాలు (వాల్యూ చైన్), ఆహార భద్రత మరియు పౌష్టికాహారం, పేదరిక నిర్మూలన, సమ సమాజ అభివృద్ధి మరియు వనరుల[1] సుస్థిర వినియోగాల సాధనలో ఒక కీలక పాత్ర నిర్వహిస్తాయి. చిన్నతరహామత్స్య పరిశ్రమలు స్థానిక, జాతీయ, అంతర్జాతీయ మార్కెట్లకు పౌష్టికాహారాన్ని అందిస్తాయి, అలాగే స్థానిక మరియు జాతీయ ఆర్థిక వ్యవస్థలకు ఆదాయాన్ని సమకూరుస్తాయి.

ప్రపంచ వ్యాప్తంగా చేపడుతున్న మొత్తం చేపలవేట పరిమాణంలో సగం వాటా చిన్న తరహా మత్స్య పరిశ్రమలదే. నేరుగా మానవ వినియోగం కొరకు ఉపయోగించబడుతున్న చేపల పరిమాణాన్ని పరిగణలోనికి తీసుకొంటే, చిన్నతరహా మత్స్యపరిశ్రమల వాటా మూడింట రెండు వంతులకు పెరిగింది. ఈ విషయంలో ప్రత్యేకించి మంచి నీటి (ఇన్ లాండ్) చేపల వేట పాత్ర ప్రముఖమైనది, దీనిలో చిన్నతరహా చేపలవేట పరిశ్రమ నుండి వచ్చే దిగుబడిలో అత్యధిక శాతం చేపలు నేరుగా మానవ వినియోగం కొరకే నిర్దేశించ బడుతున్నాయి. చిన్నతరహా మత్స్యపరిశ్రమలోనే ఎక్కువ మంది ఉపాధి పొందుతున్నారు, మొత్తం ప్రపంచవ్యాప్త

---

[1]ఈ డాక్యుమెంగటలోని 'మత్స్య వనరులు అనే పదంలో సాధారణంగా చేపల వేటను చేపట్టే అన్నీ రకాల నీటి వనరులు (సముద్ర మరియు మంచి నీరు/ఫ్రెష్ వాటర్ రెండూ) కలసి ఉన్నాయి.

మత్స్యపరిశ్రమలో మరియు మత్స్య కార్మికులలోని 90 శాతానికి పైగా జనాభా ఈ చిన్న తరహా మత్స్యపరిశ్రమలోనే ఉన్నారు, వీరిలో దాదాపుగా సగం మంది మహిళలు. పూర్తి సమయం లేక పాక్షికంగా మత్స్యపరిశ్రమలలో లేక మత్స్యకార్మికులుగా ఉపాధి/ఉద్యోగం పొందుతున్నవారే కాకుండా అదనంగా సీజనల్ గా లేక అప్పుడప్పుడు చేసే చేపలవేట మరియు అనుబంధ కార్యకలాపాలలో కూడా ఎన్నో మిలియన్ల మంది తమ బ్రతుకు తెరువుకు దీనిపై ప్రధానంగా ఆధారపడుతున్నారు. ఈ కార్యకలాపాలు ఒక పునరావృతఅనుబంధ కార్యక్రమంగా ఉండవచ్చు లేక ప్రత్యేకించి క్లిష్ట సమయాల్లో చేపట్టే ముఖ్య కార్యక్రమం కూడా కావచ్చు. చిన్నతరహా మత్స్యపరిశ్రమలు లేక మత్స్యకార్మికులలో చాలా మంది స్వయం-ఉపాధిని పొందేవారే,వీరు నేరుగా తమ కుటుంబాలకు మరియు కమ్యూనిటీలకూ, అదేవిధంగా వాణిజ్యపరమైన చేపలవేట, ప్రాసెసింగ్ మరియు మార్కెటింగ్ లలో పనిచేసేవారికి ఆహారాన్ని అందించడంలో నిమగ్నమై ఉంటారు. సాధారణంగా చేపలవేట మరియు సంబందిత కార్యకలాపాలు ముఖ్యంగా కోస్తాతీరం, సరస్సులు మరియు నదీతీర ప్రాంత కమ్యూనిటీలలోనే ఎక్కువగా వుంది,ఆ స్థానిక ఆర్థిక వ్యవస్థలకు ఇవి వెన్నెముకగా నిలవడమే కాకుండా, ఇతర రంగాలపై కూడా బహుముఖమైన ప్రభావాన్ని చూపుతాయి.

చిన్నతరహా మత్స్యపరిశ్రమ ఒక వైవిధ్యభరితమైన మరియు బహుముఖమైన ఒక ఉప-రంగానికి ప్రాతినిధ్యం వహిస్తూ, సాధారణంగా రుతుబద్ధమైన (సీజనల్) వలస లక్షణాన్ని కలిగివుంటుంది. ఈ ఉప-రంగం యొక్క లక్షణాలు స్థానిక పరిస్థితులపై ఆధారపడి వేరువేరుగా ఉంటాయి, అదేసమయంలో ఈ చిన్నతరహా మత్స్య పరిశ్రమ స్థానిక కమ్యూనిటీల (ప్రజల)తో ఒక గట్టి సంబంధాన్ని పెనవేసుకొని ఉంటుంది, చాలాసార్లు ఆ చుట్టుప్రక్కల వుండే మత్స్య వనరులు (స్థావరాలు), సంప్రదాయాలు, విలువలతో చారిత్రక సంబందాలను కలిగి, సామాజిక సామరస్యం/సహ-సంబందాలకు తోడ్పడుతూ వుంటుంది. చాలామంది ఈ చిన్నతరహా మత్స్యకారులు (స్మాల్-స్కేలు ఫిషర్స్) మరియు మత్స్య కార్మికులు,మత్స్యపరిశ్రమలు ఒకరకమైన ప్రత్యేక జీవన విధానాన్ని కలిగివుండి, ఈ ఉప-రంగం ఒక భిన్నమైన,ఉన్నతమైన సంస్కృతిని రూపొందించుకోగలగడం అనేది దీనికి ప్రపంచ వ్యాప్తంగావున్న గుర్తింపు. ఎక్కువ మంది చిన్న తరహా మత్స్యకారులు మరియు మత్స్యకార్మికులు, వారి సముదాయాలు - బడుగు బలహీన వర్గాలతో సహా మత్స్య వనరులు మరియు భూమి అందుబాటుపై ప్రత్యక్షంగా ఆధారపడి ఉంటారు. వీరికి కోస్తాతీరం/నీటి స్థావరాలకు ముందు ఉండే భూమిపై హక్కులు చాలా ముఖ్యం. ఎందుకంటే, మత్స్య సంపదను అందిపుచ్చుకోవడానికి, వృత్తి సంబందమైన కార్యకలాపాలు (ప్రాసెసింగ్ మరియు మార్కెటింగ్ తో సహా) నిర్వహించుకోవడానికి, అలాగే గృహావసరాలకు, ఇంకా ఎన్నో ఇతర జీవనోపాధి అవసరాలకు ఈ హక్కులు తప్పనిసరి. అలాగే వీరి జీవనోపాధులకు మరియు వీరి సురక్షిత జీవనానికి తోడ్పడేవిధంగా ఈ ఉప-రంగ తగు సామర్థ్యం కలిగి ఉండడానికి జల సంబంధమైనమంచి వాతావరణ వ్యవస్థలు (ఇకో-సిస్టమ్స్), వాటికి అనుబంధమైన జీవ-వైవిధ్యం అత్యంత ముఖ్యం.

వీరికి ఇంతటి ప్రాముఖ్యత వున్నప్పటికీ, అందుకు భిన్నంగా ఈ చిన్నతరహా చేపలవేట సముదాయాలపై అణచివేత కొనసాగుతూనే వుంది, ఆహార భద్రత మరియు పౌష్టిక విలువలు, పేదరిక నిర్మూలన, సమ సమాజ అభివృద్ధి మరియు వనరుల సుస్థిర వినియోగానికి ఇవి అందించే సహకారం, అలాగే ఇవి తమకు, తమతో పాటు ఇతరులకు అందించే ప్రయోజనాలు నేటికీ పూర్తిగా గుర్తించబడనే లేదు.

చిన్నతరహా మత్స్య పరిశ్రమ ఒక మంచి స్థానాన్ని పొందడానికి, పెంచుకోవడానికి అవి ఎన్నో సవాళ్లను, అడ్డంకులను ఎదుర్కోవలసి వస్తుంది. గత మూడు, నాలుగు దశాబ్దాలుగా ప్రపంచ వ్యాప్తంగా మత్స్యపరిశ్రమల అభివృద్ధికి జరిగిన ప్రయత్నాలు చాలా వరకూ మితిమీరిన వనరుల దోపిడీకి, వారి అవాసాలు మరియు పర్యావరణ వ్యవస్థల నష్టానికే ఎక్కువ దారితీసాయి. చిన్నతరహా మత్స్య పరిశ్రమలలో వనరుల కేటాయింపు మరియు ప్రయోజనాల పంపిణీ విషయంలో ఎన్నో తరాలుగా సంప్రదాయబద్దంగా వస్తున్న ఆచారాలు/కట్టుబాట్లు, నేడు తరచూ అనుసరిస్తున్న భాగస్వామ్య రహిత మరియు కేంద్రీకృత మత్స్యపరిశ్రమల నిర్వహణా విధానాలు, శీఘ్రగతిన అభివృద్ధి చెందుతున్న సాంకేతిక పరిజ్ఞానం మరియు భౌగోళిక మార్పుల మూలంగా మారిపోతూ వున్నాయి. చిన్నతరహా చేపలవేట సముదాయాలు సాధారణంగా అసమతుల్య అధికార సబంధాల వల్ల కూడా ఎక్కువ ఇబ్బందులు పడుతున్నాయి. చాలా చోట్ల భారీస్థాయి మత్స్యపరిశ్రమ (లార్జ్ స్కేల్ ఫిషింగ్) లకార్యకలాపాలతో ఘర్షణలు/పోటీ పడవలసి రావడం ఒక ప్రధాన సమస్య. దీనికి తోడు చిన్నతరహా మత్స్య సముదాయాల ఇతర రంగాలకు మధ్య పరస్పర ఆధారత లేక పోటీ అంతకంతకూ పెరిగిపోతోంది. ఈ ఇతర రంగాలు సాధారణంగా రాజకీయంగా లేక ఆర్థికంగా వీరి కంటే ఎక్కువ ప్రాభల్యం కలిగివుండి, వీరిపై అధిక ప్రభావాన్ని చూపుతున్నాయి. వీటిలో పర్యాటక, చేపల/రొయ్యలపెంపకం (ఆక్వాకల్చర్), వ్యవసాయం, ఇంధన, గనుల, పరిశ్రమల మరియు మౌలికసదుపాయాల అభివృద్ధి రంగాలు ముఖ్యమైనవి.

చిన్న తరహా చేపలవేట సముదాయాలలో పేదరికం అధికంగా వుండడమే కాకుండా, అది ఒక బహుముఖ ప్రవృత్తిని కలిగివుంటుంది, ఇందుకు కేవలం తక్కువ ఆదాయాలు మాత్రమే కారణం కాదు, పౌర, రాజకీయ, ఆర్థిక, సామాజిక మరియు సాంస్కృతిక హక్కులతో సహా, మానవ హక్కులు వేటిని పూర్తిగా అనుభవించే వీలు వీరికి లేకపోవడం కూడా కారణమే. చిన్నతరహా మత్స్యకార సముదాయాలు (ఫిషింగ్ కమ్యూనిటీస్) సాధారణంగా ఎక్కడో మారుమూల ప్రాంతాలలో ఉంటాయి, మార్కెట్ అందుబాటు చాలా పరిమితంగా కొన్నిసార్లు అసలు ఉండనే ఉండదు, అలాగే ఆరోగ్యం, విద్య మరియు ఇతర సామాజిక సేవల అందుబాటు దారుణంగా ఉంటుంది. ఇక్కడి ఇతర లక్షణాలు - పాఠశాల విద్యా స్థాయి చాలా తక్కువ ఉండడం, ఎప్పుడూ అనారోగ్యం (హెచ్.ఐ.వి./ఎయిడ్స్ వ్యాధిగ్రస్థుల సంఖ్య సాధారణ సగటు కంటే ఎక్కువగా ఉండడం) మరియు వ్యవస్థీకృత నిర్మాణాలేవీ సరిపడినంతగా లేకపోవడం మొ.వి. ఇక్కడ ఇతర అవకాశాల అందుబాటు చాలా పరిమితం. పైగా ఈ చిన్న తరహా ఫిషింగ్ కమ్యూనిటీలకు ప్రత్యామ్నాయ జీవనోపాధులు ఏవీ అందుబాటులో లేకపోవడం వల్ల యువతలో అధిక నిరుద్యోగం, అనారోగ్యకరమైన మరియు సురక్షితంకాని పని పరిస్థితులు, నిర్బంధ శ్రమ

(వెట్టి చాకిరీ) మరియు బాల కార్మికులు అధికం. ఈ చిన్నతరహా చేపలవేట సముదాయాలు ఎదుర్కొంటున్న ఈ ఇబ్బందులకు తోడు కాలుష్యం, వాతావరణ క్షీణత, పర్యావరణ పరివర్తన ప్రభావాలు మరియు ప్రకృతిసిద్ధమైన మరియు మానవ ప్రేరేపిత విపత్తులు అధనంగా ఉండనే ఉన్నాయి. ఈ అన్ని రకాల కారణాల మూలంగా చిన్నతరహా మత్స్యకారులు మరియు మత్స్యకార్మికులు తమ గొంతును వినిపించడం, తమ మానవ హక్కులు మరియు వనరులపై యాజమాన్య హక్కులను రక్షించుకోవడం మరియు తాము ఆధారపడి బ్రతుకుతున్న మత్స్య వనరులను సుస్థిరంగా వినియోగించుకోవడం కష్టమైపోతోంది.

చిన్నతరహా చేపలవేట వృత్తి సముదాయాలు, పౌర సమాజ సంస్థలు (CSOs), ప్రభుత్వాలు, ప్రాంతీయ పాలనా సంస్థలు మరియు ఇతర భాగస్వాము (స్టేక్ హోల్డర్స్) లతో కలసి భాగస్వామ్య పద్ధతిలో సంప్రదింపులు జరిపి ఈ మార్గదర్శక సూత్రాలను రూపొందించడం జరిగింది. ఆహార మరియు వ్యవసాయ సంస్థ (ఎఫ్.ఏ.ఓ.) రెండు దఫాలుగా (మే 20-24, 2013 మరియు ఫిబ్రవరి 3-7, 2014) జరిపిన సాంకేతిక సంప్రధింపుల ప్రక్రియ (టెక్నికల్ కన్సల్టేషన్) లో ఈ గైడ్ లైన్స్ ను పునః సమీక్షించారు. ఈ సంప్రధింపుల్లో వారు ఒక విస్తృత స్థాయిలో ఎన్నో ప్రధానాంశాలను, సూత్రాలను పరిగణలోనికి తీసుకొన్నారు. వాటిలో విశ్వ మానవ హక్కులకు సంబంధించిన సమానత్వం మరియు అవివక్షత, సంపూర్ణ భాగస్వామ్యం మరియు ప్రజలందరి సమీకరణ, జవాబుదారీతనం మరియు న్యాయబద్ధత వంటి సార్వజనీన, అవిభాజ్య, పరస్పరానుబంధ మరియు పరస్పర ఆధారిత సూత్రాలు, ప్రమాణాలు ఎన్నోఉన్నాయి. మరియు ఈ మార్గదర్శక సూత్రాలు అంతర్జాతీయ మానవ హక్కులకు ధీటుగా, వాటిని మరింతగా పెంపొందించేవిగా ఉన్నాయి. ఈ గైడ్ లైన్స్ విశ్వజనీన ప్రవర్తనా నియమావళి (The code) కి, దానికి సంబంధించిన ఇతర ప్రమాణాల (instruments) కు అనుబంధంగా వున్నాయి. అంతేకాకుండా ఈ కోడ్ కు సంబంధించిన సాంకేతిక సూత్రాలు/ ప్రమాణాలన్నిటిని ఈ గైడ్ లైన్స్ పరిగణలోనికి తీసుకొన్నాయి. అవి ఏమిటంటే : పేదరిక నిర్మూలన మరియు ఆహార భద్రత సాధనకు చిన్నతరహా మత్స్య పరిశ్రమల భాగస్వామ్యాన్ని పెంపొందించాలి. అనే లక్ష్యంతో భాద్యతాయుతమైన మత్స్యపరిశ్రమల అభివృద్ధికి సాంకేతిక మార్గదర్శకాలు నం. 10 పేరుతో వచ్చిన ప్రమాణాల్ను అదేవిధంగా,జాతీయ ఆహార భద్రతా పరిరక్షణ దృష్ట్యా యాజమాన్య (టెన్యూర్) హక్కులు, మత్స్యపరిశ్రమల, అడవుల సమర్ధవంతమైన పరిపాలనా నిర్వహణకు స్వచ్ఛంధ మార్గదర్శక సూత్రాలు (టెన్యూర్ గైడ్ లైన్స్) పేరుతో వచ్చినఇతర స్వచ్ఛంధ అంతర్జాతీయ ప్రమాణాల్ను మరియు జాతీయ ఆహార భద్రత దృష్ట్యా - "ప్రతీ ఒక్కరికీ సరిపడినంత ఆహారాన్నిపొందే హక్కు"ను ప్రగతిశీలక దృక్పధంతో అర్ధం చేసుకొనేందుకు సహాయపడే స్వచ్ఛంధ మార్గదర్శక సూత్రాలు (రైట్ టు ఫుడ్ గైడ్ లైన్స్) పేరుతో వచ్చినప్రమాణాలు మొ.వి. దీనికి సంబందించి నెరవేర్చాల్సిన బాధ్యతలు, స్వచ్ఛంధ హామీలు,మరియు అందుబాటులోవున్న మార్గదర్శక సూచనలు వీటన్నిటిని పూర్తిగా ఏకీకృతం చేయడానికి సంబంధిత అంతర్జాతీయ మరియు ప్రాంతీయ సాధనాల (instruments) మాదిరిగానే ఈ మార్గదర్శక సూత్రాలను కూడా పరిశీలించేటట్లుగా ప్రభుత్వాలను మరియు ఇతర భాగస్వాములను (స్టేక్ హోల్డర్స్) ప్రోత్సహించడం జరుగుతుంది.

# విభాగం (పార్ట్) 1
# పరిచయం

## 1. ఉద్దేశ్యాలు

1. 1 ఈ మార్గదర్శక సూత్రాల (గైడ్ లైన్స్) ముఖ్య ఉద్దేశ్యాలు

a) ప్రపంచ వ్యాప్తంగా ఆహార భద్రత మరియు పౌష్టికాహారలను సాధించుటలో చిన్నతరహా మత్స్యపరిశ్రమల భాగస్వామ్యాన్ని పెంపొందించడం, అలాగే "ప్రతిఒక్కరికీ సరిపడినంత ఆహారాన్ని పొందే హక్కు" పట్ల ఒక ప్రగతి శీలకమైన అవగాహనను పెంపొందిం చేందుకు సహకరించడం.

b)చిన్నతరహా చేపలవేట వృత్తి సముదాయాల అభివృద్ధికి మరియు పేదరిక నిర్మూలనకు తోడ్పడడం మరియు సుస్థిరమైన మత్స్యపరిశ్రమ నిర్వహణను దృష్టిలో పెట్టుకొని, మత్స్యకారుల (ఫిషర్స్) మరియు మత్స్యకార్మికుల సామాజిక-ఆర్థిక పరిస్థితులను మెరుగుపరచడం.

c) బాధ్యతాయుత మత్స్యపరిశ్రమ ఆభివృద్ధి కొరకు ప్రవర్తనా నియమావళి (ది కోడ్)కి సంబంధించిన సాధనాల (instruments) కు అనుగుణంగా మత్స్యసంపదను సక్రమంగా నిర్వహించడం మరియు సంరక్షించడం, తద్వారా మత్స్యవనరుల సుస్థిర వినియోగాన్ని సాధించడం.

d) భూమి, దానిపై ప్రజలకు ఆర్థికంగా, సామాజికంగా, పర్యావరణపరంగా ఒక సుస్థిరమైన భవిష్యత్తును అందించడానికి చిన్నతరహా మత్స్య పరిశ్రమల పాత్రను మరింత పెంపొందించడం.

e బాధ్యతాయుత మరియు సుస్థిర చిన్న తరహా చేపలవేట వృత్తి కార్యకలాపాలను ప్రోత్సహించడానికి పర్యావరణ అనుకూలమైన ప్రజల భాగస్వామ్యంతో కూడిన విధానాలు, వ్యూహాలు మరియు న్యాయ చట్టాలను అభివృద్ధిచేసి, అమలు పరచడానికిగానూ ప్రభుత్వాలు మరియు సంబంధిత భాగస్వాములు (స్టేక్ హోల్డర్స్) పరిగణలోనికి తీసుకోవలసిన మార్గదర్శక సూత్రాలను, సలహాలను అందించడం. మరియు

f) చిన్నతరహా మత్స్యకారుల చారిత్రక మరియు సంప్రదాయ విజ్ఞానం, ప్రస్తుతం వారు ఎదుర్కొంటున్న ఇబ్బందులు మరియు వారికున్న అవకాశాలను దృష్టిలో పెట్టుకొని,చిన్న తరహా మత్స్యపరిశ్రమల భాగస్వామ్యం, పాత్ర,, సంస్కృతి, సామర్థ్యాల ప్రాముఖ్యతకు సంబందించిన సమాచారాన్ని (విజ్ఞానాన్ని) పెంపొందించి, ప్రజల్లో వాటి పట్ల అవగాహనను పెంపొందించడం.

1.2 ఈ లక్ష్యాలన్నింటిని మానవ హక్కుల ప్రాతిపదికన రూపొందించబడిన ఒక సరియైన విధానం ద్వారా సాధించాలి. ఇందుకు చిన్నతరహా మత్స్యపరిశ్రమకు చెందిన సముదాయాలన్నిటిని, అందులోని స్త్రీ, పురుషు లిరువురినీ చైతన్యపరచి, వారికి సంబందించిన అన్నివిధాన నిర్ణయాల లోనూ వారు ఖచ్చితంగా పాల్గొనేటట్లు చేయడం, మత్స్య వనరుల సుస్థిర వినియోగంనకు సంబందించి తమ బాధ్యతలను తెలుసుకొనేటట్లు చేయడం. మరియు అభివృద్ధి చెందుతున్న దేశాల అవసరాలపైన, అందులోనూ ప్రత్యేకించి, బలహీన మరియు అణచివేతకు గురికాబడిన వర్గాల ప్రయోజనాలపైన అధికంగా దృష్టి పెట్టడం అవసరం.

## 2. మార్గదర్శక సూత్రాల ప్రవృత్తి మరియు పరిధి

2.1 ఈ మార్గదర్శక సూత్రాలు ప్రవృత్తి ప్రకారం స్వచ్ఛందమైనవి. చిన్నతరహా మత్స్యపరిశ్రమలకు సంబందించిన అన్ని సందర్భాలకు వీటిని వర్తింప

చేయాలి. వీటి పరిధి ప్రపంచ వ్యాప్తమైనప్పటికి, అభివృద్ధి చెందుతున్న దేశాల అవసరాలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాల్సి వుందని గుర్తించాయి.

2.2 ఈ మార్గదర్శక సూత్రాలు, చిన్నతరహా మత్స్యపరిశ్రమలకు ఇటు సముద్రనీటిలో గానీ, అటు మంచినీటిలో (ఇన్-లాండ్) గానీ రెండింటిలో ఎక్కడ చేపలవేటచేస్తున్న వారికైనా వర్తిస్తాయి. అలాగే సంప్రదాయబద్ధమైన చేపలవేటకు ముందు మరియు తరువాత వుండే అనేక రకాలైన పనుల్లో (వాల్యూ చైన్) ఏ రకమైన కార్యకలాపాల్లో పనిచేసే స్త్రీ,పురుషులకైనా ఇవి వర్తిస్తాయి. ఈ గైడ్ లైన్స్ చిన్నతరహా మత్స్యపరిశ్రమలకు, చేపల పెంపక పరిశ్రమ (ఆక్వాకల్చర్) కు మధ్య వుండే అత్యంత ప్రధానమైన సన్నిహిత సంబంధాలను గుర్తిస్తున్నప్పటికీ, మత్స్యపరిశ్రమల (ఫిషరీస్) ఉత్పత్తిపైనే ఇవి అధికంగా దృష్టి పెడతాయి.

2.3 ఈ గైడ్ లైన్స్ ఎఫ్.ఎ.ఒ. సభ్యులు, సభ్యులు కానివారు, దేశంలోని అన్ని స్థాయిల వారికీ, అదేవిధంగా సబ్-రీజినల్ (ప్రాంతీయ), రీజినల్ (జాతీయ), అంతర్జాతీయ మరియు అంతర-ప్రభుత్వ సంస్థలు (IGOs) మరియు చిన్నతరహా చేపలవేట కార్యక్రమాల భాగస్వాములు, మత్స్యకారులు,మత్స్యకార్మికులు, వారి సముదాయాలు, ఆచారబద్ధ, సంప్రదాయ పెద్దలు/అధికారులు, మరియు సంబందిత వృత్తిపరమైన సంస్థలు మరియు సి.ఎస్.ఒ.లకు అందరికీ ఉద్దేశించబడినవి.

2.4 స్మాల్ స్కేల్ ఫిషరీస్ లోని అద్భుతమైన వైవిద్యతను, మరియు ఈ సబ్-సెక్టార్ (ఉప రంగం) కు అందరూ అంగీకరించిన నిర్వచనం ఒక్కటి కూడా లేదన్న విషయాన్ని ఈ మార్గదర్శక సూత్రాలు గుర్తించాయి. అందువల్లనేఈ మార్గదర్శక సూత్రాలు, స్మాల్ స్కేల్ ఫిషరీస్ (చిన్న తరహా మత్స్యపరిశ్రమ) కు ప్రామాణికమైన నిర్వచనాన్ని దేన్ని నిర్ణయించలేదు. అలాగే ఒక జాతీయ స్థాయిలో ఈ గైడ్ లైన్స్ ను ఎలా వర్తింప చేయాలనేది కూడా నిర్దిష్టంగా నిర్వచించలేదు. ఈ మార్గదర్శక సూత్రాలు ప్రత్యేకించి, చిన్నతరహా చేపలవేటను ప్రధాన జీవనాధారంగా కలిగిన మరియు బడుగు, బలహీన వర్గాల మత్స్యకార ప్రజలకు సంబందించినవి. ఈ గైడ్ లైన్స్ అమలులో పారదర్శకత మరియు జవాబుదారీ తనం కచ్చితంగా వుండాలంటే ఏయే కార్యకలాపాలు మరియు ఏయే వ్యక్తులు/నిర్వాహకులు ఈ స్మాల్ స్కేల్ క్రింద పరిగణింప బడతారనేది నిర్ధారించడం, మరియు ప్రత్యేకంగా శ్రద్ధ పెట్టాల్సిన బడుగు (అణగద్రొక్కబడిన), బలహీన వర్గాలు ఏమిటనేది గుర్తించడం చాలా ముఖ్యం. ఏదైనా ఒక రీజినల్ (స్థానిక), లేక సబ్-రీజినల్ (ప్రాంతీయ) లేక జాతీయ స్థాయిలో వీటిని అమలు జరపాల్సి వచ్చినప్పుడు, ఆ ప్రత్యేక పరిస్థితులు/సంధార్భాలను బట్టి ఏవేవీ వర్తింప చేయాలనేది నిర్ణయించాలి. ఆవిధమైన గుర్తింపు మరియు అమలు జరిగేటట్లు ఆయా ప్రభుత్వాలు చూడాలి. ఈ ప్రక్రియ అర్థవంతమైన మరియు కచ్చితమైన భాగస్వామ్యం, బహువిధ/ముఖ, సంప్రదింపులు మరియి నిర్దిష్ట లక్ష్య ప్రధానమైన పద్ధతిలో, స్త్రీపురుషులిద్దరికీ తమ అభిప్రాయాలను వినిపించడానికి సమాన అవకాశం ఉండేవిధంగా ఇది జరగాలి. ఈ విధమైన ప్రక్రియలో అన్నిరకాల పార్టీలు సందర్భసహితంగా పాల్గొని తమ మద్దతును తప్పక అందించాలి.

2.5 ఈ గైడ్ లైన్స్ ను ఆయా జాతీయ స్థాయిల్లోని చట్టపరమైన వ్యవస్థలు మరియు వాటి యంత్రాంగాలకు అనుగుణంగా వర్తింప చేసుకోవాలి.

## 3. మార్గనిర్దేశక నియమాలు (గైడింగ్ ప్రిన్సిపుల్స్)

3.1 ఈ గైడ్ లైన్స్ అంతర్జాతీయ మానవ హక్కుల ప్రమాణాలు మరియి బాధ్యతాయుత మత్స్యపరిశ్రమల ప్రమాణాలు మరియు కట్టుబాట్లు మరియు సుస్థిరాభివృద్ధిపై ఐక్యరాజ్య సమితి సదస్సు (రియో (Rio) + 20) లో వెలువడిన డాక్యుమెంట్ - ది ఫ్యూచర్ ఉయ్ వాంట్ (మేము కోరుకొనే భవిష్యత్తు) ది కోడ్ (the code)లో పేర్కొన్న సుస్థిరాభివృద్ధి ప్రమాణాలు మరియు ఇతర సంబంధిత కట్టుబాట్ల (instruments) కు అనుగుణంగా, మరియు బడుగు, బలహీన వర్గాల ప్రజలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి, ప్రతిఒక్కరికీ సరిపడినంత ఆహారం పొందే హక్కుపై ప్రజలు అనుకూలమైన, ప్రగతిశీలక అవగాహనను పెంచు కోవలసిన అవసరాన్ని తెలియజెప్పడానికి రూపొందించ బడ్డాయి. ఆ ప్రమాణాలు:

**1. మానవ హక్కులు మరియు వ్యక్తిగత గౌరవం:** అందరు వ్యక్తుల, అన్ని రకాల పక్షాల విషయంలో స్వతసిద్ధమైన వ్యక్తిగత గౌరవం/మర్యాద మరియు సర్వసమానత్వం, అవివక్షత వంటి మానవ హక్కులను గుర్తించడం, వాటికి విలువనివ్వడం, అభివృద్ధిచేయడం మరియు చిన్న తరహా మత్స్యపరిశ్రమలపై ఆధారపడిన కమ్యూనిటీలకు అంతర్జాతీయ మానవ హక్కుల ప్రమాణాలచే నిర్దేశించబడిన మానవ హక్కుల సూత్రాలన్నిటిని వర్తింపచేయడం, వారిని సంరక్షిం చడం అవసరం. వీటిలో సార్వజనీనత, ఎవరినీ అలక్ష్యం చేయకపోవుట, వివక్షత చూపకపోవుట మరియు సర్వసమానత్వం అందరినీ భాగస్వాములను చేయడం, అన్ని వర్గాలను కలుపుకోవడం, అందరికీ జవాబుదారీతనం మరియు చట్టబద్ధత కల్పించడం మొదలైన ప్రమాణాలన్నిటిని పాటించి తీరాలి. స్మాల్ స్కేల్ ఫిషరీస్ లో ఎవరైనా తమ పనులకు సంబందించి తమ మానవ హక్కులను కోల్పోయినట్లయితే, వారి హక్కులను గౌరవించి, వారిని రక్షించవలసిన భాద్యత ప్రభుత్వాలపై ఉంది. ఈ మానవ హక్కులను గౌరవించాల్సిన భాద్యత చిన్నతరహా మత్స్యపరిశ్రమలకు (స్మాల్ స్కేల్ ఫిషరీస్) సంబందించిన లేక వాటిని ప్రభావితంచేసే వ్యాపారస్తులతో సహా, ప్రభుత్వేతర నిర్వహకులు అందరిపైన వుంది. అంతర్జాతీయ మానవ హక్కుల ప్రమాణాలకు అనుగుణంగా స్మాల్ స్కేల్ ఫిషరీస్ కు సంబందించిన ప్రభుత్వే తర పాత్రదారుల కార్యక్రమాలను ప్రభుత్వాలు క్రమబద్ధీకరించాలి / నియంత్రించాలి.

**2. సంస్కృతుల పట్ల గౌరవం:**

స్మాల్ స్కేల్ ఫిషరీస్ కు చెందిన సము దాయాలలో ఆదిమ జాతి ప్రజలు, మరియు అల్ప సంఖ్యాక వర్గాలకు చెందిన సముదాయా లలో ప్రస్తుతం అమలులోవున్న సంస్థలు, ఆచారాలు, స్థానిక విజ్ఞానం, మరియు ఆచరణ లను గుర్తించి, గౌరవించాలి, ఈ సందర్భంలో, "మహిళల పట్ల వివక్షతలకు వ్యతిరకంగా, వాటి నిర్మూలన కొరకు జరిగిన సదస్సు (CEDAW) యొక్క నిభంధన - 5 ను అనుసరించి, అన్ని రకాల కార్యకలపాలలోనూ మహిళా నాయకత్వ మును ప్రోత్సహించాలి.

**3. అవివక్షత :**

స్మాల్ స్కేల్ ఫిషరీస్ కు సంబందించిన సమస్త విధానాలు, ఆచరణలో కనిపించే అన్ని రకాల వివక్షతలను నిర్మూలించడానికి చర్యలు తీసుకోవాలి.

**4. లైంగిక సమానత్వం (జెండర్ ఈక్వాలిటీ) మరియు న్యాయబద్ధత :**

ఏరకమైన అభివృద్ధికైనా ఇది ప్రాధమిక

అవసరము. స్మాల్ స్కేల్ ఫిషరీస్ లో మహిళలకు గల కీలక పాత్రను గుర్తించి, వారికి సమాన హక్కులు మరియు అవకాశాలను తప్పక అభివృద్ధి చేయాలి.

**5. న్యాయబద్ధత మరియు సమానత్వం :**

చట్టబద్ధంగా మరియు ఆచరణలోనూ రెండు విధాలా మానవ హక్కులన్నిటినీ మానవులందరూ సరిసమానంగా అనుభావించ గలిగే హక్కుతో సహా, ప్రజలందరికీ, అన్ని వర్గాలకు ఒకేవిధమైన, న్యాయబద్ధ, సముచిత ఆధరణ ఉండాలి. ఈ సంధర్భంగా, స్త్రీ,పురుషుల మధ్య వుండే అసమానతలను గుర్తించి, వాస్తవిక సమానత్వాన్ని సాధ్యమైనంత త్వరిత గతిన సాధించే చర్యలు చేపట్టాలి. అంటే అందరూ సమానమైన ప్రయోజనాలను/ప్రతిఫలాలను పొందడానికి అనుగుణంగా, బడుగు, బలహీన, అణగద్రొక్క బడిన ప్రజలకు ప్రత్యేక సౌకర్యాలను కల్పించాలి.

**6. సంప్రదింపులు మరియు సమాన భాగస్వామ్యం :** అదిమ జాతి ప్రజల హక్కులపై ఐక్యరాజ్య సమితి ప్రకటనను దృష్టిలో పెట్టుకొని ఆదిమజాతి ప్రజలతో సహా, చిన్న తరహా చేపలవేట పరిశ్రమలకు సముదాయాలన్నిటికి క్రియాశీలక, సముచిత, సమర్ధవంతమైన మరియు ముందుగా తెలియపరిచినటువంటి భాగస్వామ్యమును మత్స్యవనరుల విషయంలోనూ, అదేవిధంగా చిన్నతరహా చేపలవేట పరిశ్రమలు కొనసాగుతున్న ప్రాంతాలు, సముద్రతీరం మొదలైన విషయాలకు సంబందించిన అన్ని విధాన నిర్ణయాలలోనూ తప్పక కల్పించాలి, ఈ సందర్భంలో, వివిధ వర్గాల (పార్టీల) మధ్య అధికార సంబందాలలో సహజంగా వుండే అసమానతలను తప్పకుండా పరిగణలోనికి తీసుకోవాలి. ఇది కచ్చితంగా జరగాలంటే, గతంలో తీసుకొన్న నిర్ణయాల వల్ల నష్టపోయిన బాధితుల అభిప్రాయాలను తెలుసుకొని, వారికి అవసరమైన సహాయసహకారాలను అందించడం, వారి భాగస్వామ్యానికి తగిన గుర్తింపునిచ్చి, ఫలితాలను వారికి కూడా పంచి పెట్టడం కూడా ఒక అంతర్భాగం కావాలి.

**7. చట్టబద్ధ పాలన(ది రూల్ ఆఫ్ లా) :**

వివిధ జాతీయ, అంతర్జాతీయ చట్టాలు మరియు వివిధ సందర్భాలలో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో జరిగిన ఒప్పందాల క్రింద స్వచ్ఛందంగా ఏర్పాటు చేసుకొన్న రకరకాల నియమనిబంధనల (instruments) కు అనుగుణంగా రూపొందిన, సంబందిత భాషలన్నిటిలో విస్తృతంగా ప్రచారం కాబడిన,అందరికీ సమానంగా వర్తించే మరియు విధింపదగిన మరియు స్వతంత్రంగా అమలు పరచ దగిన చట్టాలు అవసరం,వీటి ఆధారంగా ఒక నియమబద్ధమైన పద్ధతి (రూల్స్ బేస్డ్ ఎప్రోచ్) ని చిన్నతరహా చేపలవేట పరిశ్రమల కొరకు వర్తింప చేయాలి.

**8.పారదర్శకత :** సంబందిత విధానాలు, చట్టాలు, నియమనిబందనలు ఆయా సము దాయాలకు సంబందించిన (వర్తించే) భాషల్లో సుస్పష్టంగా నిర్వచింపబడి, విస్తృతంగా ప్రచారం కావాలి, అలాగే వివిధ అంశాలకు సంబందించి తీసుకొన్న నిర్ణయాలుసంబందిత (వర్తించే) భాషల్లో విస్తృతంగా ప్రచారం కావాలి, అవి ఆయా ఫార్మెట్స్ లో అందరికీ అందుబాటులో ఉండాలి.

**9. జవాబుదారీతనం :** న్యాయ సూత్రాలకు (ది రూల్ ఆఫ్ లా) అనుగుణంగా ఆయా వ్యక్తులు మరియు సంస్థలు తాము తీసుకొనే చర్యలకు, నిర్ణయాలకు తాము కట్టుబడి ఉండాలి/ జవాబుదారీతనం వహించాలి.

**10. ఆర్ధిక, సామాజిక, పర్యావరణ సుస్థిరత :**

మత్స్యవనరుల దుర్వినియోగం (మితిమీరి

వాడడం/దోపిడి) వాతావరణ, సామాజిక, ఆర్థిక ప్రతికూల ప్రభావాలతో సహా, అవాంఛిత కార్యకలాపాలకు వ్యతిరేకంగా వీటి సంరక్షణకు ఒక ముందస్తు విధానాన్ని మరియు విపత్తుల నిర్వహణా పద్ధతిని కచ్చితంగా పాటించాలి.

**11. సంపూర్ణమైన & సమగ్రమైన నిర్వహణా పద్ధతులు** : పర్యావరణ వ్యవస్థలకు చెందిన అన్ని విభాగాలలో సమగ్రత మరియు సుస్థిరత సాధించుటకు,అదేవిధంగా చిన్నతరహా చేపలవేట సముదాయాల జీవనోపాధుల సంరక్షణకు, అలాగే చిన్న తరహా చేపలవేటలో (స్మాల్ స్కేల్ ఫిషరీస్) చాలా ఇతర రంగాల మీద ఆధారపడి ఉంటుంది కాబట్టి, ఆయా రంగాల మధ్య సన్నిహిత సంబంధాలు మరియు సమన్వయాలను సాధించేందుకు మత్స్యపరిశ్రమల నిర్వహణకు పర్యావరణ అనుకూల విధానం (ఇకో- సిస్టమ్ అప్రోచ్ టు ఫిషరీస్ --EAF) ప్రాముఖ్యతను గుర్తించి, అనుసరించడం అనేది ఒక ముఖ్య మార్గదర్శక సూత్రం.

**12. సామాజిక బాధ్యత** : సముదాయ సంఘీభావం మరియు ఉమ్మడి మరియు సామూహిక బాధ్యతను పెంపొందించుటకు, భాగస్వాములు (స్టేక్ హోల్డర్స్) అందరి మధ్య మంచి సహకారం, సమన్వయాలతో కూడిన సుహృద్భావ, ఆరోగ్యకర వాతావరణ అభివృద్ధికి తగిన ప్రయత్నాలను ప్రోత్సహించాలి.

**13. అందుబాటు మరియు సామాజిక, ఆర్థిక వెసులుబాటు** : చిన్న తరహా మత్స్యపరిశ్రమల పరిపాలన మరియు అభివృద్ధులను మరింత మెరుగుపరచడానికి ఉపయోగించే విధానాలు, వ్యూహాలు, ప్రణాళికలు మరియు కార్యాచరణలు సామాజికంగా, ఆర్థికంగా సమర్ధవంతంగాను, హేతుబద్ధంగా ఉండాలి. అవి ప్రస్తుతమున్న పరిస్థితులను తెలియజేబుతూ, మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా మార్చుకోదగినవి, వాస్తవంగా అమలు చేయదగినవై వుండాలి. అలాగే ఇవి సంబంధిత సముదాయాల (కమ్యూనిటీస్) స్థితిగతులకు అనుగుణంగా వారికి సహకరించే విగా కూడా ఉండాలి.

## 4. ఇతర అంతర్జాతీయ సాధనాల (instruments) తో సంబంధం :

4.1 ఈ మార్గదర్శక సూత్రాలు జాతీయ, అంతర్జాతీయ చట్టం క్రిందవున్న హక్కులు మరియు బాధ్యతలు మరియు సంబంధిత ప్రాంతీయ మరియు అంతర్జాతీయ ప్రమాణాల క్రింద చేసుకొన్న స్వచ్ఛంద ఒప్పందాలకు అనుగుణంగా ఉండాలని, వాటిని వర్తింపచేసుకోవాలని భావించడమైంది. ఈ సూత్రాలు, మానవ హక్కులు, బాధ్యతాయుత మత్స్యపరిశ్రమలు మరియు సుస్థిర అభివృద్ధి సాధన కొరకు ప్రాంతీయ, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో జరిగే ప్రయత్నాలకు మద్దతునిస్తూ, వాటికి అనుబంధంగా ఉంటాయి. అలాగే ఈ గైడ్ లైన్స్ "the code" కు అనుబంధంగా వుండి, ఈ సాధన సంపత్తి (instruments) ని అనుసరించి బాధ్యతాయుత మత్స్య కార్యకలాపాలు మరియు వనరుల సుస్థిర వినియోగంనకు తోడ్పడే విధంగా రూపొందించబడ్డాయి.

4.2 ఈ గైడ్ లైన్స్‌లోని అంశాలేవీ అంతర్జాతీయ చట్టం క్రింద ఏదైన ఒక ప్రభుత్వం ఏర్పరచుకొన్న హక్కులు లేక బాధ్యతలను పరిమితం చేసేవిగా గానీ లేక బలహీనపరచేవిగా గానీ ఉండజాలవు. అమలులోవున్న న్యాయ చట్టాలలో ఏవైనా అవసరమైన సవరణలు సూచించడానికి మరియు క్రొత్త లేక అనుబంధ చట్టాలను చేయడానికి మరియు మరికొన్ని నియంత్రణా సూత్రాలకు ఈ మార్గదర్శక సూత్రాలు స్ఫూర్తిని ఇవ్వడానికి ఉపయోగపడితే ఉపయోగపడవచ్చు.

# విభాగం (పార్ట్) 2

## బాధ్యతాయుత మత్స్యపరిశ్రమలు మరియు సుస్థిర అభివృద్ధి

### 5. చిన్నతరహా మత్స్యపరిశ్రమలు మరియు వనరుల యాజమాన్య హక్కుల నిర్వహణ (గవర్నెన్స్ ఆఫ్ టెన్యూర్)

5.1 ఈ గైడ్ లైన్స్ ప్రస్తుత మరియు భవిష్యత్తు అవసరాలు మరియు వాతావరణ పరమైన అవసరాలను తీర్చుకోవడానికి జలసంబంధ జీవ-వైవిధ్యం మరియు సహజ వనరుల బాధ్యతా యుత (Responsible) మరియు సుస్థిర వినియోగం అవసరాన్ని గుర్తిస్తాయి. స్మాల్ స్కేల్ ఫిషింగ్ సముదాయాల సామాజిక, సాంస్కృతిక సంక్షేమానికి,జీవనోపాధులకు మరియు సుస్థిర అభివృద్ధికి ఆధారమైన వనరులపైన వారు యాజమాన్య హక్కులను (టెన్యూర్ రైట్స్)[2] కలిగివుండడం అవసరం. ఈ గైడ్ లైన్స్ మత్స్య సంపదల మరియు పర్యావరణ వ్యవస్థల బాధ్యతాయుత నిర్వహణల వలన సమకూరిన ప్రయోజనాలను స్మాల్ స్కేల్ ఫిషరీస్ మరియు మత్స్య కార్మికుల మధ్య ముఖ్యంగా స్త్రీ, పురుషులిద్దరి మధ్య న్యాయబద్ధంగా పంపిణీ కావడానికి తోడ్పడతాయి.

### 5a. హక్కుల బాధ్యతాయుత పాలన (గవర్నెన్స్ ఆఫ్ టెన్యూర్)

5.2 చిన్నతరహా మత్స్యపరిశ్రమలకు సంబంధించినంత వరకు, మానవ హక్కులు నిజంగా అమలు కావడానికి, ఆహార భద్రత, పేదరిక నిర్మూలన, సుస్థిర జీవనోపాధుల సాధనకు, సామాజిక సుస్థిరతకు,సురక్షితమైన గృహవసతి, ఆర్థికావృద్ధికి మరియు గ్రామీణ, సామాజిక అభివృద్ధికి - భూమి, మత్స్యవనరులు మరియు అటవీ హక్కుల సమర్ధవంతమైన పరిపాలన ఒక కీలకమన్న విషయాన్ని అన్ని పక్షాలు (పార్టీలు) తప్పక గుర్తించాలి.

5.3 ప్రభుత్వాలు, చిన్నతరహా చేపలవేట వృత్తిదారులు, మత్స్యకార్మికులు మరియు వారి సముదాయాలు మత్స్య వనరులపైన (ఉప్పు నీటి, మంచి నీటి వనరులు రెండింటిపైన) మరియు స్మాల్ స్కేల్ ఫిషరీస్ వేట చేసుకొనే ప్రదేశాలు మరియు తీర ప్రాంతాలపై ధర్మబద్ధమైన, మరియు సామాజికంగా, సాంస్కృతికంగా సముచితమైన చట్టబద్ధమైన యాజమాన్య హక్కులను (టెన్యూర్ రైట్స్) కలిగి వుండేలా చూడాల్సిన బాధ్యత వుంది. ఈ హక్కుల కల్పన విషయంలో మహిళల పట్ల ప్రత్యేక శ్రద్ధ పెట్టాల్సివుంది.

5.4 ప్రభుత్వాలు తమ చట్టాలను అనుసరించి మరియు ఇతర అన్ని రకాల పక్షాలు/వర్గాలు కలసి స్మాల్ స్కేల్ ఫిషరీస్ యొక్క అన్ని రకాల న్యాయబద్ధమైన టెన్యూర్ రైట్స్‌ను గుర్తించి, సంరక్షించాలి. ఈ సందర్భంగా, ఎక్కడైతే చిన్న తరహా చేపలవేట వృత్తి సముదాయాలు జల వనరులపైన, భూ ప్రదేశాలపైన, మత్స్య కార్య కలాపాలను చేపట్టే ప్రాంతాలపైనా సముచితమైన, సంప్రదాయబద్ధమైన హక్కులను అనుభవిస్తున్నారో వాటన్నిటిని పరిగణలోనికి తీసుకోవాలి. చట్ట బద్ధమైన ఈ రకరకాల టెన్యూర్ రైట్స్‌ను సంరక్షించడానికి అవసరమైనప్పుడు తగిన రక్షణను

[2]'యాజమాన్య హక్కులు' (టెన్యూర్ రైట్స్) అనే పదం, 'జాతీయ ఆహార భద్రత దృష్ట్యా భూమి, మత్స్య వనరులు (ఫిషరీష్) మరియు అటవీ హక్కుల బాధ్యతాయుత యజమాన్యం/పరిపాలన పై స్వచ్ఛంద మార్గ దర్శక సూత్రాలకు అనుగుణంగా వాడబడింది. .

కల్పించాలి. న్యాయబద్ధంగా టెన్యూర్ హక్కులను కలిగివున్న వ్యక్తులను, వారి హక్కులను గుర్తించి, సమోదు చేయాలి, వాటి సంరక్షణకు ప్రభుత్వాలు తగిన చర్యలను చేపట్టాలి. చిన్న తరహా చేపల వేట సముదాయాలను, ఆదిమ జాతి ప్రజలు మరియు అల్ప సాంఖ్యక ప్రజలతో సహా, వారి స్థానిక కట్టుబాట్లు, ఆచారాలు, అదేవిధంగా సంప్రదాయబద్ధంగా మరోవిధంగా చెప్పాలంటే, మత్స్య సంపదను మరియు భూ వనరులను ఉపయోగించుకొనుటలో వారికి ఎప్పటి నుండో వున్న ప్రాధాన్యతను కచ్చితంగా గుర్తించి, గౌరవించాలి, అలాగే అంతర్జాతీయ మానవ హక్కుల చట్టాన్ని అనుసరించి వాటిని సంరక్షించాలి. ఈ విషయంలో, యు.ఎన్. డ్రిప్ (UNDRIP) ను మరియు జాతి, మత మరియు భాషా పరమైన అల్ప సంఖ్యాకుల హక్కుల ప్రకటనను సందర్భాన్ని బట్టి సరియైన దాన్ని పరిగణలోనికి తీసుకోవాలి. మరియు మహిళల హక్కులను బలోపేతం చేస్తున్న రాజ్యాంగ పరమైన లేక న్యాయపరమైన సంస్కరణలు ఏవైనా సంప్రదాయ చట్టానికి భిన్నంగా ఉన్నట్లైతే, ఆ కష్టమరీ టెన్యూర్ సిస్టమ్ (సంప్రదాయ హక్కుల వ్యవస్థ) లో ఈ మార్పులను సర్దుబాటు చేయడానికి అన్ని పక్షాలు సహకరించాలి.

5.5 స్థానిక జలవనరుల మరియు కోస్తాతీర పర్యావరణ వ్యవస్థల పునరుద్ధరణ, సంరక్షణ మరియు అభివృద్ధి మరియు ఉమ్మడి నిర్వహణలో స్మాల్ స్కేల్ ఫిషరీస్ కమ్యూనిటీల మరియు ఆదిమ ప్రజల పాత్రను ప్రభుత్వం తప్పక గుర్తించాలి.

5.6 ఎక్కడైతే ప్రభుత్వాలు మత్స్యసంపదతో సహా జల వనరులు మరియు భూ వనరులను సొంతంగా కలిగి వున్నాయో లేక వాటిపై నియంత్రణను కలిగివున్నాయో అక్కడ ఈ వనరుల వినియోగం మరియు టెన్యూర్ రైట్స్ ను సామాజిక, ఆర్థిక మరియు పర్యావరణ పరమైన అంశాలను దృష్టిలో పెట్టుకొని సరియైన పద్ధతిలో నిర్ణయించాలి. ఊరుమ్మడి సొంతమైన ప్రత్యేకించి చిన్నతరహా మత్స్యపరిశ్రమల సముదాయ ప్రజలంతా కలసికట్టుగా ఉపయోగించుకొంటున్న మరియు నిర్వహించు కొంటున్న వనరులను ప్రభుత్వాలు తప్పక గుర్తించి, పరిరక్షించాలి.

5.7 ప్రభుత్వాలు,"ది కోడ్" లోని నిబంధన 6.18 ని పరిగణలోనికి తీసుకొని, దేశీయ జలాల పరిధి లోపల చేపలు పట్టుకొనే చిన్న తరహా మత్స్యపరిశ్రమదారులకు ముఖ్యంగా బడుగు, బలహీన వర్గాల ప్రజలకు న్యాయబద్ధమైన ఫలితాలను కల్పించే ఉద్దేశ్యంతో గ్రాంట్లుఅందు బాటు విషయంలో వారికి ప్రాధాన్యతను కల్పించాలి, అవసరాన్ని బట్టి చిన్నతరహా మత్స్య పరిశ్రమలకు సముచితమైన, నిర్దిష్టమైన ప్రమాణా లను లేక ప్రత్యేక మండలులను సృష్టించి, అమలు జరపాల్సిన అవసరాన్ని పరిగణలోనికి తీసుకోవాలి.

5.8 జాతీయ ఆహార భద్రత సాధన దృష్ట్యా భూవనరులు, మత్స్యసంపద మరియు అటవీ వనరుల యాజమాన్య హక్కుల (టెన్యూర్) బాధ్యతాయుత పరిపాలనకు స్వచ్ఛంద మార్గదర్శక సూత్రాలలోని నిబంధనలను దృష్టిలో పెట్టుకొని చిన్నతరహా చేపలవేట సముదాయాలకు మత్స్య వనరులను అందుబాటులోనికి తేవడానికి, వనరుల పునఃపంపిణి సంస్కరణలతో సహా సముచితమైన, న్యాయబద్ధమైన ప్రమాణాలన్నిటిని ప్రభుత్వాలు చేపట్టాలి.

5.9 సాధారణంగా పాటించే ఒక మూస పద్ధతిలో లేక మూకుమ్మడి దొరణిలో చిన్న తరహా

చేపలవేట సముదాయాలు తమకు గల న్యాయ బద్ధమైన టెన్యూర్‌రైట్స్ నుండి తప్పించబడకుండా లేక కుదింపబడకుండా చూడవలసిన బాధ్యత ప్రభుత్వాలపై వుంది. చిన్న తరహా మత్స్యపరిశ్రమలు నెలకొనివున్న ప్రాంతాల లోపలే ప్రస్తుతం ఇతర వినియోగదారుల నుండి వీరికి పోటీ పెరుగుతున్న విషయాన్ని ప్రభుత్వాలు తప్పక గుర్తించాలి. ఇటువంటి పరిస్థితుల్లో చిన్న తరహా చేపలవేట చేసుకొనే సముదాయాలు, ముఖ్యంగా బలహీన మరియు అణగద్రొక్కబడిన వర్గాల ప్రజలు ఇతర రంగాల నుండి పోటీపడుతున్న బలమైన వర్గాలతో పోలిస్తే, సాధారణంగా బలహీన పక్షంగానే ఉంటారు. కాబట్టి ఇతర రంగాల అభివృద్ధి మరియు వారి కార్యకలాపాల మూలంగా స్మాల్ స్కేల్ ఫిషరీస్ సముదాయాలకు విపత్తు/ ఆటంకం ఏర్పడినప్పుడు ప్రభుత్వాలు వీరికి ప్రత్యేక మద్దతునిచ్చి ఆదుకోవాలి.

5.10 ప్రభుత్వాలు మరియు ఇతర పక్షాలేవైనా చిన్నతరహా చేపల వేట సముదాయాలపై దుష్ప్రభావాన్ని చూపించే అవకాశమున్న భారీ స్థాయి అభివృద్ధి ప్రాజెక్టులేవైనా అమలుచేయ దలచుకొన్నప్పుడు, ముందుగా ఆ ప్రభావాలను అంచనా వేసే అధ్యయనాలను (ఇంపాక్ట్ స్టడీస్) చేపట్టి, వాటి ద్వారా కనుగొన్న సామాజిక, ఆర్థిక మరియు పర్యావరణ ప్రభావాలను పరిగణలోనికి తీసుకోవాలి. వీటికి సంబంధించి, జాతీయ చట్టాలకు అనుగుణంగా ఈ సముదాయాలతో సమర్ధవంతమైన, అర్ధవంతమైన సంప్రదింపుల ప్రక్రియను చేపట్టాలి.

5.11 టెన్యూర్ రైట్స్ కు సంబంధించి తలెత్తే వివాదాలను జాతీయ చట్టాలకు అనుగుణంగా సరియైన సమయంలో, తమకు తగినటువంటి, సరియైన వివాద పరిష్కార సాధనాల ద్వారా ప్రత్యామ్నాయ వివాద పరిష్కార యంత్రాంగాలతో సహా, ఏది సరియైనది అనుకొంటే దాని ప్రకారం పరిష్కరించు కొనేందుకు నిష్పక్షపాతమైన మరియు సమర్ధవంతమైన, న్యాయ మరియు కార్యనిర్వాహక అంగాలనుఉపయోగించుకొనే అవకాశం ప్రభుత్వాలు చిన్నతరహా చేపలవేట సముదాయాలకు మరియు వ్యక్తులకు ముఖ్యంగా బడుగు, బలహీన వర్గాల ప్రజలకుకల్పించాలి.

5.12 ప్రభుత్వాలు ప్రధానంగా మత్స్యవనరుల సుస్థిరతను దృష్టిలో పెట్టుకొని, ప్రకృతి విపత్తులు మరియు/లేక సాయుధ పోరాటాల/ఘర్షణల మూలంగా నిర్వాసితులైన చిన్నతరహా మత్స్యకార సముదాయాలకు, సంప్రదాయ బద్ధమైన వారి చేపలవేట ప్రదేశాలను, కోస్తాతీర ప్రాంతాలను తిరిగి అందుబాటులోనికి తెచ్చే ప్రయత్నాలను చేపట్టాలి.

## 5b. వనరుల సుస్థిర నిర్వహణ

5.13 ప్రభుత్వాలు మరియు మత్స్యపరిశ్రమలో నిమగ్నమైన ఇతర పాత్రదారులందరు మత్స్య వనరుల దీర్ఘకాలిక సంరక్షణ మరియు సుస్థిర వినియోగం మరియు ఆహారోత్పత్తికి ప్రధాన అవసరమైన, పర్యావరణ పునాదికి కావలసిన ప్రమాణాలన్నిటిని తప్పక పాటించాలి. అలాగే జాతీయ, అంతర్జాతీయ చట్టం మరియు స్వచ్ఛంద హామీల క్రింద వీరు తప్పనిసరిగా నిర్వర్తించవలసిన బాధ్యతలు, వీటితోపాటు స్మాల్ స్కేల్ ఫిషరీస్ కు కావలసిన అవసరాలు మరియు అవకాశాలను గుర్తించి, వాటికోసం "the code" (ప్రవర్తనా నియమావళి) కు అనుగుణంగా సరియైన నిర్వహణా వ్యవస్థలను అభివృద్ధిచేసి, అమలుపరచాలి.

5.14 హక్కులు మరియు విధులు ఒకదానితో మరొకటి కలసే వుంటాయని, కాబట్టి టెన్యూర్ రైట్స్ విధుల నిర్వహణ ద్వారానే సమతూకంలో వుంటాయని అన్ని పక్షాలవారు తప్పక గుర్తించి,

వనరుల దీర్ఘకాలిక సంరక్షణ మరియు సుస్థిర వినియోగమునకు తమ మద్దతునివ్వాలి. ఆహార దిగుబడికి పునాది/ప్రాథమిక అవసరమైన పర్యావరణ సమతౌల్యమును జాగ్రత్తగా నిర్వహించాలి. చిన్న తరహా మత్స్యపరిశ్రమలు, జల వనరులకు సంబందించిన వాతావరణం మరియు దానిపై ఆధారపడి బ్రతికే ప్రాణులకు ఏమాత్రం హాని కలిగించని చేపలవేట పద్దతులను మాత్రమే ఉపయోగించాలి, తద్వారా వనరుల సుస్థిరతకు తోడ్పడాలి.

5.15 చిన్న తరహా మత్స్యపరిశ్రమల సముదాయాలు తమ జీవన క్షేమం కోసం ఆధారపడుతున్న మరియు తమ జీవనోపాదుల కొరకు సంప్రదాయబద్ధంగా/ఎప్పటి నుండో ఉపయోగించుకొంటున్న వనరుల యొక్క నిర్వహణా విధానంలో పాలుపంచుకొనేలా మరియు బాధ్యత వహించేలా ప్రభుత్వాలు వారిని సిద్ధం చెయ్యాలి, అందుకు అవసరమైన శిక్షణా సౌకర్యాలను వారికి అందించాలి. ఈ సందర్భంగా వారికి గల చట్ట బద్ధమైన టెన్యూర్ రైట్స్ ను మరియు వ్యవస్థలను పరిగణలోనికి తీసుకొని, తదనుగుణంగా వారితో మమేకం కావాలి. అలాగే మహిళలు మరియు బడుగు, బలహీన వర్గాల న్యాయబద్ధమైన భాగస్వామ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి, ముఖ్యంగా మత్స్యపరిశ్రమల నిర్వహణా ప్రమాణాల రూపకల్పన, ప్రణాళికీకరణ మరియు వాటి సక్రమమైన అమలు, రక్షిత ప్రాంతాలు మరియు వారి జీవనోపాధి అవకాశాలపై వాటి ప్రభావాల గుర్తింపుతో సహా - జాతీయ చట్టానికి లోబడి, వీటన్నిటిలోనూ ఉమ్మడి-యజమాన్యం (కో-మేనేజ్మెంట్) వంటి భాగస్వామ్య నిర్వహణా పద్ధతులను ప్రోత్సహించాలి.

5.16 ప్రభుత్వాలు చిన్న తరహా మత్స్యపరిశ్రమల కొరకు నిర్వహణ, నియంత్రణ మరియు పర్యవేక్షణ (ఎంసిఎస్) వ్యవస్థలను కచ్చితంగా ఏర్పాటు చేయాలి లేక అంతకు ముందే అమలులోవున్న వర్తింపదగిన, సరియైన మరియు సుస్థిరమైన ఏర్పాట్లను/వ్యవస్థలను ప్రోత్సహించాలి. అలాగే చిన్న తరహా మత్స్యపరిశ్రమల్లో కో-మేనేజ్మెంట్ ను అమలుపరచడానికి సంబంధిత కార్యక్రమాలన్నిటిలో చిన్నతరహా మత్స్యపరిశ్రమలకు చెందిన పాత్రదారులందరి యొక్క భాగస్వామ్యాన్ని ప్రోత్సహించే వ్యవస్థలకు ఇవి తగిన సహకారాన్ని అందించగలగాలి. సముద్ర మరియు భూ ఉపరితల (జల వనరుల) వాతావరణ వ్యవస్థలకు హాని కలిగించే అవకాశమున్న లేక ప్రతికూల ప్రభావాన్ని చూపించగలిగే అన్ని రకాల అక్రమ మరియు/లేక వినాశకర చేపలవేట పద్ధతులను ఎప్పటికప్పుడు జాగ్రత్తగా గుర్తిస్తూ, ముందుగానే వాటిని నివారించగలిగే లేక నిర్మూలించ గలిగే సమర్ధవంతమైన యంత్రాంగాలను ఏర్పాటుచేసి, అవి కచ్చితంగా అమలుజరిగేటట్లు చూడవలసిన బాధ్యత ప్రభుత్వాలపై వుంది. అలాగే చేపలవేట కార్యకలాపాలు కచ్చితంగా నమోదు (రిజిస్ట్రేషన్) జరిగేటట్లు ప్రభుత్వాలు కృషి చేయాలి. ఎం.సి.ఎస్. విధానాలకు స్మాల్ స్కేల్ ఫిషరీస్ పూర్తిగా సహకరించాలి, అలాగే ఈ కార్యక్రమ నిర్వహణకు కావలసిన సమాచారాన్నంతా ప్రభుత్వ మత్స్య శాఖాధికారులకు అందించాలి.

5.17 ప్రభుత్వాలు కో-మేనేజ్మెంట్ భావన అర్ధ, సందర్భాలను మరియు వారి పాత్ర,, బాధ్యతల గురించి సంబందిత పక్షాలు మరియు భాగస్వాములు (స్టేక్ హోల్డర్స్) అందరికీ స్పష్టంగా తెలియజెప్పి, వాటిని ఒక చట్టబద్ధమైన భాగస్వామ్య

పద్ధతిలో వారిచే అంగీకరింప చేయవలసిన బాధ్యత ప్రభుత్వాలపైన వుంది. అలా అంగీకరింప బడిన ప్రాంతాల వారే పూర్తి బాధ్యత వహించవలసి ఉంటుంది. స్మాల్ స్కేల్ ఫిషరీస్, సంబందిత స్థానిక మరియు జాతీయస్థాయి వృత్తి సంబంద సంస్థలు/సంఘాలు మరియు మత్స్య సంబంద విభాగాల కార్యకలాపాలలో పాల్గొన డంతోపాటు సంబందిత విధాన నిర్ణయ ప్రక్రియలోనూ మరియు ఫిషరీస్ విధానాల రూప కల్పన ప్రక్రియలలోనూ చురుకైన పాత్ర నిర్వ హించడానికి అవసరమైన కృషి అంతా కచ్చితంగా జరగాలి.

5.18 బాధ్యతాయుత మత్స్యపరిశ్రమల అభి వృద్ధికి ఉమ్మడి యజమాన్యం (కో-మేనేజ్మెంట్) అనే లక్ష్యాన్ని దృష్టిలో పెట్టుకొని చేపలవేటకు ముందు మరియు తరువాత, అలాగే చేపలవేట సందర్భంలో నెలకొనివుండే వివిధ రకాల కార్య కలాపాలలో నిమగ్నమైవుండే స్త్రీ,పురుషులిద్దరి పాత్ర మరియు భాగస్వామ్యాలకు తగిన సహకారం మరియు ప్రోత్సాహాలను ప్రభుత్వాలు తప్పక ఇవ్వాలి. ప్రత్యేకించి, వారి అనుభవాలు, విజ్ఞానం, దృక్పధాలు మరియు అవసరాలను ప్రభుత్వాలు మరియు స్మాల్ స్కేల్ ఫిషరీస్ లోని ఇతర పాత్రదారులు కచ్చితంగా పరిగణనలోనికి తీసు కోవాలి, ఈ లక్ష్య సాధనలో భాగంగా ప్రత్యే కించి మహిళల భాగస్వామ్యాన్ని పెంపొందించే ప్రమాణాల రూపకల్పనకు అన్ని రకాల పక్షాలు ప్రత్యేక శ్రద్ధ పెట్టవలసిన అవసరం ఉంది.

5.19 అంతర సరిహద్దు జలాల వివాదాలు, అదేవిధంగా ఇతర సమస్యలు ఏవైనా ఉన్నప్పుడు, ఉదాహరణకు జల మరియు మత్స్యవనరుల పంపిణీ విషయంలో తగవులు వచ్చినప్పుడు ప్రభుత్వాలు వారితో కలసి పరిష్కారానికి కృషి చేయాలి, ముఖ్యంగా చిన్న తరహా చేపలవేట వృత్తిదారులకు కేటాయించబడిన టెన్యూర్ రైట్స్ కచ్చితంగా సంరక్షించబడేలా చూడాలి.

5.20 సామార్ధ్యానికి మించి చేపలు పట్టడం ద్వారా మితిమీరిన మత్స్యవనరుల దోపిడీకి కారణమయ్యే మరియు చిన్న తరహా మత్స్య పరిశ్రమపై దుష్ప్రభావాన్ని చూపే అన్నిరకాల విధానాలు మరియు ప్రమాణాలను ప్రభుత్వం తప్పక రద్దు చేయాలి.

## 6. సామాజిక అభివృద్ధి, ఉద్యోగం మరియు గౌరవప్రదమైన పని

6.1 చిన్న తరహా మత్స్యపరిశ్రమల నిర్వహణ మరియు అభివృద్ధికి మరియు జీవనోపాధులకు సంబందించిన విభిన్న పార్శ్వాలను పరిగణలోనికి తీసుకొని, ఒక సమగ్రమైన పర్యావరణ వ్యవస్థల మరియు సంపూర్ణమైన విధానమును అన్ని పక్షాలవారు అంగీకరించి, అనుసరించాలి. చిన్న తరహా చేపలవేట వృత్తి చేసుకొనే సముదాయాలు సాధికారతను సాధించి, తమ మానవ హక్కులను కచ్చితంగా అనుభవించగలిగే పరిస్థితిని కల్పించ గలిగే సామాజిక, ఆర్ధిక అభివృద్ధిపైన మాత్రమే అందరూ దృష్టి పెట్టాలి.

6.2 మానవ వనరులకు సంబందించి ఆరోగ్యం, విద్య, అక్షరాస్యత మొదలైన ఇతర సామర్ధ్యాల అభివృద్ధిపై ప్రభుత్వాలు పెట్టుబడి పెట్టాలి. ఈ విధమైన ఒక సాంకేతిక ప్రవృత్తి కలిగిన అభివృద్ధి పరిశ్రమలోని ప్రజల మధ్య వనరులపై అవగాహ నను పెంపొందించడానికి బాగా సహకరిస్తుంది. జాతీయ, ప్రాంతీయ స్థాయి కార్యక్రమాల ద్వారా చిన్న తరహా చేపలవేట సముదాయాలన్నింటికి ఒక ప్రగతిశీలక దృక్పధంతో అత్యవసర సేవల న్నింటిని- సౌకర్యవంతమైన గృహవసతి, సురక్షిత మైన మరియు ఆరోగ్యవంతమైన కనీస పారి

షుద్యము, వ్యక్తిగత, గృహ అవసరాలకు సురక్షిత మైన నీటి వసతి మరియు ఇందన వనరులకు (ఎనర్జి) తగిన మార్గాల ఏర్పాటుతో సహా, అన్ని ఏర్పాట్లను చేయడానికి ప్రభుత్వాలు తగిన చర్యలు తీసుకోవాలి. ఈ సేవలను కల్పించడంలో మహిళలు, బడుగు, బలహీన వర్గాల ప్రజల ప్రయోజనాల పట్ల ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి. అలాగే అందరికీ న్యాయబద్ధమైన ప్రయోజనాలను కల్పించడానికిగాను ఎక్కడైతే అవసరమవుతాయో అక్కడ ఈ సౌకర్యాలను ఏ విధమైన వివక్షతలకు తావులేకుండా కచ్చితంగా కల్పించాలి, అలాగే ఇతర మానవ హక్కులన్నిటిని కచ్చితంగా అంగీకరించి, అమలు జరపాలి.

6.3 స్మాల్ స్కేల్ ఫిషరీస్ లో పనిచేస్తున్న మత్స్య కార్మికులందరికి ప్రభుత్వాలు సామాజిక భద్రతా సంరక్షణ చర్యలను తప్పక పెంపొందించాలి. స్మాల్ స్కేల్ ఫిషరీస్ లక్షణాలను దృష్టిలో పెట్టుకొని ఈ వ్యవస్థ మొత్తానికి (వాల్యూ చైన్ లోని కార్యకలాపాలన్నిటికి) ఈ భద్రతా పథకాలు వర్తించేటట్లు చూడాలి.

6.4 స్మాల్ స్కేల్ ఫిషింగ్ కమ్యూనిటీలకు అవసరమయ్యే ఇతర సేవల అభివృద్ధి మరియు అందుబాటుల పెంపుదలకు కూడా ప్రభుత్వాలు కృషి చేయాలి. ఉదాహరణకు పొదుపు సౌకర్యాలు, పరపతి మరియు భీమా పథకాలు మొదలైనవి. వీటి అందుబాటు విషయంలో మహిళపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి.

6.5 ప్రభుత్వాలు చిన్న తరహా మత్స్య పరిశ్రమలలోని వివిధ కార్యక్రమాల పరంపర (వాల్యూ చైన్) లోని అన్ని కార్యకలాపాలను ఆర్థికమైన మరియు వృత్తిపరమైన కార్యకలాపాలు గానే గుర్తించాలి - అవి చేపలవేటకు ముందు లేక చేపలవేట తదుపరి కార్యకలాపాలు ఏవైనా కావచ్చు, అవి స్త్రీలు లేక పురుషులు ఎవరు చేపట్టేవేనా కావచ్చు రోజులో కొంత సమయమే పనిచేసేవి (పార్ట్ టైమ్), అప్పుడప్పుడు మరియు/లేక పూర్తి కాలానికి జీవనాధారంగా చేసే పనులు కావచ్చు వీటన్నిటిని కచ్చితంగా పరిగణలోనికి తీసుకోవాలి. ప్రత్యేకించి, చేపలవేట తదుపరి కార్యకలాపాలలో పనిచేసే మత్స్యకారులకు మరియు స్మాల్ స్కేల్ ఫిషరీస్ లోని మహిళలకు వృత్తిపరమైన మరియు సంస్థాగతమైన అభివృద్ధి అవకాశాలను పెంపొందించాలి.

6.6 సంప్రదాయ మరియు సంప్రదాయేతర రెండు రంగాలలోను చిన్న తరహా మత్స్యపరి శ్రమలలోని కార్మికులందరికీ ప్రభుత్వాలు గౌరవప్రదమైన పనిని కల్పించాలి. జాతీయ చట్టానికి అనుగుణంగా చిన్న తరహా మత్స్య పరిశ్రమల సుస్థిరతకు హామీ కల్పించే సందర్భంలో సంప్రదాయ మరియు సంప్రదాయేతర రెండు రంగాలను పరిగణలోనికి తీసుకొని, మత్స్యపరి శ్రమలలోని కార్యకలాపాలలో సరియైన పని పరిస్థితులు నెలకొనేలా కచ్చితమైన చర్యలు తీసుకోవాలి.

6.7 చిన్న తరహా మత్స్యపరిశ్రమల మత్స్య కారుల మరియు కార్మికుల హక్కులపై ప్రగతి శీలక అవగాహనను పెంపొందించే కార్యక్రమంలో భాగంగా జాతీయ, అంతర్జాతీయ మానవహక్కుల ప్రమాణాలకు అనుగుణంగా సరియైన జీవన ప్రమాణాలను మరియు పనిని కల్పించడానికి ప్రభుత్వాలు తగిన చర్యలు తీసుకోవాలి. చిన్న తరహా మత్స్యపరిశ్రమలలోని సముదాయాల సుస్థిర అభివృద్ధికి ప్రభుత్వాలు సుహృద్భావ వాతావరణాన్ని కల్పించాలి. చిన్న తరహా మత్స్య పరిశ్రమలు మరియు ఇతర ఆహారోత్పత్తిదారులు,

ముఖ్యంగా మహిళలు తమ శ్రమకు, పెట్టుబడికి మరియు నిర్వహణకు తగిన ఫలితాలను పొంద డానికి మరియు సహజ వనరుల సంరక్షణకు మరియు సుస్థిర యజమాన్యాన్ని ప్రోత్సహించ డానికి ప్రభుత్వాలు సముద్ర మరియు మంచి నీటి వనరులు రెండూ, మరియు భూమి విని యోగమునకు సంబందించి, అందరినీ కలుపు కొనిపోయే, ఏవిధమైన  వివక్షతలకు తావులేని మరియు సమర్ధవంతమైన ఆర్ధిక విధానాలను రూపొందించాలి.

6.8 చిన్నతరహా మత్స్యపరిశ్రమలకు చెందిన సముదాయాల అభివృద్ధికి, అలాగే వనరుల సుస్థిర వినియోగము మరియు జీవనోపాధుల వైవిద్యాల సంరక్షణకు మరియు ఫిషరీస్ కు సంబందించిన కార్యకలాపాల నుండి ప్రస్తుతం వస్తున్న ఆదాయా లకు అదనంగా మరికొంత ఆదాయాన్ని రాబట్టు కోవడానికి ఉన్న అవకాశాలను కొనసాగించడం లేక వాటికి అనుబంధ మరియు ప్రత్యామ్నాయ మార్గాలను సృష్టించడానికి - వీటిలో ఏవేవి అవసరమో వాటి కొరకు ప్రభుత్వాలు మరియు ఇతర భాగస్వాములు (స్టేక్ హోల్డర్స్) అంతా కృషి చేయాలి. స్థానిక ఆర్ధిక వ్యవస్థలలో స్మాల్ స్కేల్ ఫిషరీస్ పాత్ర మరియు విస్తృత స్థాయి ఆర్ధిక వ్యవస్థతో ఈ ఉప-రంగాలకు ఉండే పరస్పర సంబంధాలను, వాటి నుండి పొందే ప్రయోజనా లను గుర్తించాల్సిన అవసరం ఎంతైన ఉంది. సముదాయ (కమ్యూనిటీ) ఆధారిత పర్యాటక రంగం మరియు బాధ్యతాయుత చిన్న తరహా చేపల పెంపక కార్యక్రమం వంటి అభివృద్ధి కార్య కలాపాల నుండి సమకూరే ప్రయోజనాలు చిన్న తరహా చేపలవేట సముదాయాలకు న్యాయ బద్ధంగా పంపిణీ కావాలి.

6.9 చిన్న తరహా చేపలవేట సముదాయాలకు చెందిన స్త్రీ,పురుషులు చేపలు పట్టుకోవడానికి, చేపలవేటకు సంబందించిన ఇతర కార్యకలాపా లను నిర్వహించుకోవడానికి - నేరం, హింసా, వ్యవస్థీకృత నేరాలు, సముద్ర దోపిడీ, దొంగతనం, లైంగిక వేధింపులు, అవినీతి మరియు అధికారుల జులుం మొదలైన వాటికి తావులేని ఒక స్వేచ్ఛాయుత వాతావరణాన్ని అన్ని పక్షాలవారు కలసి సృష్టించాలి. అలాగే చిన్న తరహా మత్స్య పరిశ్రమలలో హింసను నిర్మూలించడానికి ముఖ్యంగా మహిళపై ఆవిధమైన హింసకు తావులేకుండా తగిన ప్రమాణాలను ఏర్పరచుకోవ డానికి అన్ని పక్షాలవారూ కలసి కృషి చేయాలి.

6.10 సంప్రదాయ మరియు ఆచారబద్ధమైన పెద్దలతో సహా, ప్రభుత్వాలు మరియు స్మాల్ స్కేల్ ఫిషరీస్ కు చెందిన ఇతర పాత్రదారులంతా కలసి, వలస మత్స్యకారుల మరియు మత్స్యకార్మికుల పాత్రను అర్ధం చేసుకొని, వారికి తగిన గుర్తింపు మరియు గౌరవాన్ని ఇవ్వాలి.  చిన్న తరహా చేపలవేట పరిశ్రమలో దీన్ని ఒక సర్వసాధారణ జీవన పద్ధతిగా భావించాలి.  స్థానిక సముదాయాలు కేంద్రకంగా కలిగివుండి, జాతీయ చట్టాలకు అనుగుణంగా స్మాల్ స్కేల్ ఫిషరీస్ లో కొనసాగుతున్నపరిపాలన మరియు అభివృద్ధికి ఏవిధమైన హాని/ఆటంకం కలిగించని వలస దారుల (migrants) ను కూడా ఒక సముచితమైన, సక్రమమైన పద్ధతిలో కలుపుకొని పోవడానికి వీలైన విధానాలను రూపొందించడానికి ప్రభుత్వాలు మరియు స్మాల్ స్కేల్ ఫిషరీస్ కు చెందిన నిర్వాహకులు పూర్తిగా సహకరించాలి. చిన్న తరహా చేపలవేట పరిశ్రమలలోని మత్స్యకారులు మరియు మత్స్యకార్మికులు జాతీయ సరిహద్దు లను దాటి వలస పోయినప్పుడు, ఆయా జాతీయ ప్రభుత్వాల మధ్య ఉండాల్సిన సమన్వయం,

సహకారాల ప్రాముఖ్యతను ప్రభుత్వాలు గుర్తించాలి. చిన్న తరహా చేపలవేట పరిశ్రమల లోని సంఘాలు మరియు సంస్థలతో ఇందుకు తగిన విధానాలను, ప్రమాణాలను రూపొందించాలి.

6.11 మత్స్యకారులు సాధారణంగా సరిహద్దు లను దాటి వెళ్లడానికి గల ముఖ్య కారణాలను మరియు ఫలితాలను ప్రభుత్వాలు గుర్తించి, పరిష్కరించాలి. అలాగే స్మాల్ స్కేల్ ఫిషరీస్ సుస్థిరతను బాగా దెబ్బతీసే సరిహద్దు వివాదాలను బాగా అర్థం చేసుకొని, పరిష్కారానికి కృషి చేయాలి.

6.12 జాతీయ చట్టం, అంతర్జాతీయ మానవ హక్కుల ప్రమాణాలు మరియు ఆ ప్రభుత్వం ఒక సభ్యదేశంగా సంతకం చేసి, హామీపడిన అంతర్జాతీయ ఒప్పందాలు ఏమైనా వుంటే, ఉదా హరణకు ఆర్థిక, సామాజిక మరియు సాంస్కృతిక హక్కులపై అంతర్జాతీయ సదస్సు (ICESCR), అంతర్జాతీయ కార్మిక సంఘం యొక్క మరియు ఇతర సదస్సుల క్రింద నిబంధనలకు అను గుణంగా - మత్స్యకారుల మరియు మత్స్యకార్మి కుల అన్ని రకాల పని పరిస్థితులను మెరుగుపరచే మరియు వృత్తి సంబంధమైన ఆరోగ్య సమస్య లను పరిష్కరించ గలిగే ఒక సరియైన చట్టాని ప్రభుత్వాలు రూపొందించి, కచ్చితంగా అమలు పరచాలి. ఫిషరీస్ నిర్వహణ మరియు అభివృద్ధి కార్యకలాపాల్లో వృత్తి సంబంధమైన ఆరోగ్యం మరియు భద్రత ఒక అంతర్భాగమని భావించి, వాటి సాధనకు అన్ని పక్షాలు కలసి కృషి చేయాలి.

6.13 చిన్న తరహా చేపలవేట పరిశ్రమలతో సహా మత్స్యపరిశ్రమ మొత్తం మీద కట్టు బానిస (బాండెడ్ లేబర్) విధానాన్ని సమూలంగా నిర్మూలించే లక్ష్యంతో ప్రభుత్వాలు అందుకు తగిన చర్యలు తీసుకోవాలి. అప్పు కారణంగా స్త్రీలు, పురుషులు, బాలలు ఎవరినైనా బానిసలుగా చేసుకోవడాన్ని కచ్చితంగా నిషేదించాలి. మత్స్య కారులు, మత్స్యకార్మికులు, వలసవాసులతో సహా అందరినీ ఈ కట్టు బానిసత్వం నుండి రక్షించ డానికి ప్రభుత్వాలు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలి.

6.14 స్మాల్ స్కేల్ ఫిషరీస్ కమ్యూనిటీల కనీస అవసరాలను తీర్చడానికి ప్రభుత్వాలు పాఠశాలలు, విద్యా సౌకర్యాలను అందుబాటులోకి తేవాలి, యువతకు గౌరవప్రదమైన, తగు ఆదాయాన్నిచ్చే ఉద్యోగాలను కల్పించాలి, వారి అభిరుచులను బట్టి, బాల, బాలికలు మరియు యువతీ యువకులకు సమానమైన అవకాశాలను కల్పించాలి.

6.15 స్మాల్ స్కేల్ ఫిషరీస్ పాత్రదారులు (యాక్టర్స్), పిల్లల సంక్షేమ ప్రాముఖ్యతను తప్పక గుర్తించాలి. పిల్లల భవిష్యత్తు కోసం మరియు విస్తృత స్థాయిలో సమాజ సంక్షేమం కొరకు విద్యను పెంపొందించాలి. పిల్లల హక్కుల పై అంతర్జాతీయ సదస్సు సూచనలకు అనుగుణంగా పిల్లలందరూ తప్పక పాఠశాలలకు వెళ్ళాలి. పిల్లలు ఎలాంటి వేదింపులకు గురికాకూడదు, వారికున్న హక్కులన్నీ గౌరవింపబడాలి.

6.16 సముద్ర పరిసరాల భద్రత (భూమి మరియు సముద్రం రెండింటి మీద చేపలవేటలో) కు సంబందించిన సమస్యల సంక్లిష్టత మరియు భద్రతా వైఫల్యానికి వెనుక ఉండే బహుముఖ కారణాలను అన్ని పక్షాలవారు తప్పక గుర్తించాలి. ఇది అన్ని రకాల చేపలవేటకు వర్తిస్తుంది. చిన్న తరహా మత్స్యపరిశ్రమలలో చేపలవేటకు సంబందించిన పని మరియు సముద్రంపై భద్రతకు ఎఫ్.ఎ.ఒ., ఐ.ఎల్.ఒ. మరియు అంతర్జాతీయ సముద్ర నౌకాయాన

సంస్థ (ఐ.ఎం.ఒ.) ల అంతర్జాతీయ మార్గదర్శక సూత్రాలకు అనుగుణంగా సరియైన చట్టాల అభివృద్ధి, రూపకల్పన మరియు అమలుకు ప్రభుత్వాలు కచ్చితమైన హామీ ఇవ్వాలి.

6.17 అవసరాన్ని బట్టి, మత్స్యకారుల స్వచ్ఛంద, చురుకైన భాగస్వామ్యం, మరియు ప్రాంతీయంగా పరస్పర సమన్వయం, సహకారాలతో అభివృద్ధిచేయబడి, అమలుజరిగే సమగ్రమైన జాతీయ వ్యూహాలు/విధానాల ద్వారాచిన్న తరహా మత్స్యపరిశ్రమలలో వృత్తి సంబంధమైన ఆరోగ్యము మరియు సముద్రంపై భద్రతతో సహా అన్నిరకాల భద్రతలను మెరుగు పరచడం చాలా ముఖ్యమని ప్రభుత్వాలు కచ్చితంగా గుర్తించాలి. ఇందుకు అదనంగా, మత్స్యపరిశ్రమల సాధారణ నిర్వహణలో చిన్న తరహా మత్స్యపరిశ్రమ లకు సముద్రంపై భద్రతను కూడా కలుపుకోవాలి. మరియు జాతీయ స్థాయిలో ప్రమాదాలను కచ్చితంగా నమోదుచేయడం, సముద్రంపై భద్రతకు అవగాహనా కార్యక్రమాలను చేపట్టడం, చిన్న తరహా మత్స్యపరిశ్రమలలో సముద్రంపై భద్రతకు సరియైన చట్టాలను ప్రవేశపెట్టడం వంటి ఇతర కార్యక్రమాలకు కూడా ప్రభుత్వాలు తగిన మద్దతును ఇవ్వాలి. ఈ ప్రక్రియలో ప్రస్తుతం అమలులోవున్న వ్యవస్థలు మరియు సముదాయ ఆధారిత నిర్మాణాల ప్రయోజనాలను అవసరాన్ని బట్టి పెంచుకోవడం, సమాచారసేకరణ (డేటా కలెక్షన్), శిక్షణలు, అవగాహనా కార్యక్రమాలు మరియు విపత్తుల/ఆపద సమయాల్లో గాలింపు మరియు సహాయక చర్యలు మొదలైనవి అవసరాన్ని బట్టి కచ్చితంగా చేపట్టాలి. సముద్రంపై విపత్తులు సంభవించినప్పుడు చిన్న తరహా నౌకాల (స్మాల్ స్కేల్ వెస్సల్స్) కు అవసరమైన సమాచారాన్ని మరియు అత్యవసర సమయాల్లో గాలింపు కార్య క్రమాలకు అవసరమైన ఏర్పాట్లను ప్రభుత్వాలు వారికి అందుబాటులో ఉంచాలి.

6.18 సెక్షన్ 25 తో సహా జాతీయ ఆహార భద్రత దృష్ట్యా భూమి, మత్స్యపరిశ్రమలు మరియి ఆటవీ వనరుల బాధ్యతాయుత పరిపాలనకు స్వచ్ఛంద మార్గదర్శక సూత్రాలను దృష్టిలో పెట్టుకొని, సాయుధ పోరాటాలు/సంఘర్షణల సమయంలో అన్ని పక్షాలు, మానవ హక్కుల పరిరక్షణకు మరియు స్మాల్ స్కేల్ ఫిషరీస్ లోని భాగస్వాముల (స్టేక్ హోల్డర్స్) గౌరవ మర్యాదలను కాపాడాలి. అలాగే అంతర్జాతీయ మానవ హక్కుల చట్టాన్ని అనుసరించి, స్మాల్ స్కేల్ ఫిషరీస్ సముదాయాలు తమ సంప్రదాయబద్ధమైన జీవనో పాదులను మరియు సంప్రదాయబద్ధమైన చేపల వేటకు కావలసిన వసతులను అందిపుచ్చు కోవడానికి మరియు తమ సంస్కృతి, జీవన విధానాలను సంరక్షించుకోవడానికి, తమ జీవితలను ప్రభావితం చేసే అంశాలకు సంబందించిన విధాన నిర్ణయాలలో సమర్ధవంతంగా పాల్గొనడానికి అవకాశం ఉండేలా చూడాలి.

## 7. మత్స్యపరిశ్రమలోని సాంప్రదాయ చేపలవేట తదుపరి కార్యక్రమాలు & వర్తకం.

7.1 చిన్న తరహా మత్స్యపరిశ్రమలోని వివిధ కార్యకలాపాల పరంపర (వాల్యూ చైన్)లో చేపలవేట తదుపరి (పోస్ట్-హార్వెస్ట్) కార్యక్రమాల ఉప-రంగం, వీటికి సంబందించిన పాత్రదారుల (యాక్టర్స్) పాత్ర అత్యంత కీలకమైనదని అన్ని పక్షాలు గుర్తించాలి. సంబందిత విధాన నిర్ణయ ప్రక్రియలలో ఈ పోస్ట్-హార్వెస్ట్ కార్యకలాపాల పాత్రదారులు భాగస్వాములయ్యేలా చూడాల్సిన బాధ్యత అన్ని పార్టీలపైనా ఉంది, అలాగే ఈ వాల్యూ చైన్‌లోని వివిధ రకాల పాత్రదారుల మధ్య అసమానమైన అధికార సంబంధాలు వున్న విషయాన్ని గుర్తించి, బలహీన, అణగద్రొక్కబడిన

వర్గాల వారికి ప్రత్యేక సహకారాన్ని అందించాలి.

7.2 పోస్ట్-హార్వెస్ట్ రంగంలో సాధారణంగా మహిళలు పోషించే పాత్రను అన్ని పక్షాలు తప్పక గుర్తించి, వారి భాగస్వామ్యాన్ని మరింత పెంపొందించడానికి అవసరమైన తోడ్పాటును, అలాగే ఈ ఉప-రంగంలో మహిళలు తమ జీవనోపాధులను మరింత పదిలపరచుకోవడానికి, మెరుగుపరచు కోవడానికి అవసరమైన సరియైన వసతులను మరియు సేవలను అందుబాటు లోనికి తేవడానికి ప్రభుత్వాలు కచ్చితమైన హామీ ఇవ్వాలి.

7.3 మంచి నాణ్యమైన, సురక్షితమైన చేపలను మరియు చేప ఉత్పత్తులను దేశీయ మరియు అంతర్జాతీయ మార్కెట్లు రెండింటికి ఒక బాధ్యతా యుతమైన, సుస్థిరమైన పద్ధతుల్లో ఎగుమతి చేయుటకు ప్రభుత్వాలు సరియైన మౌలిక సదుపాయాల కల్పన, వ్యవస్థాగత నిర్మాణాల ఏర్పాటు మరియు సామర్థ్యాల అభివృద్ధులలో పెట్టుబడిపెట్టడం, వాటిని పెంపొందించడం మరియూ అందుబాటులోనికి తేవడం చెయ్యాలి.

7.4 ప్రభుత్వాలు మరియు అభివృద్ధి భాగ స్వాములు, మత్స్యకారుల, మత్స్యకార్మికుల సంప్ర దాయబద్ధమైన సంస్థలను గుర్తించి, ఈ మత్స్య కార్యకలాపాల పరంపర (వాల్యూ చైన్) లోని అన్ని కార్యక్రమాలలోనూ జాతీయ చట్టానికి లోబడి సరియైన సంస్థాగత, అభివృద్ధి వసతులను పెంపొందించడం ద్వారా వారి ఆదాయ, జీవనోపాధి భద్రతలను పెంపొందించాలి. ఇందుకోసం, చిన్న తరహా మత్స్యపరిశ్రమల రంగంలో సహకార సంఘాలు, వృత్తి సంఘాలు మరియు ఇతర నిర్మాణాలను, అదేవిధంగా అవసరాన్ని బట్టి మార్కెట్టు యంత్రాంగాలను ఉదాహరణకు వేలం పాటలు మొదలైనవి ఏర్పాటుచేసి, వారి అభివృద్ధికి తోడ్పడాలి.

7.5 చేపలవేట తదుపరి (పోస్ట్ హార్వెస్ట్) జరిగే కార్యకలాపాలలో నష్టాలను, దుబారా (వృదా) ను తగ్గించడానికి అన్ని పక్షాలు కృషి చేయాలి, అందుకు నాణ్యతా ప్రమాణాలను పెంచే (వాల్యూ ఎడిషన్) కార్యక్రమాలు, భవనాల ఏర్పాటు, మరియు ప్రస్తుతం అమలులోవున్న సంప్రదాయ బద్ధమైన ఏర్పాట్లు మరియు వ్యయాన్ని తగ్గించే స్థానిక సాంకేతిక పరిజ్ఞానాలు, స్థానికంగా కనుగొన్న క్రొత్త క్రొత్త పద్ధతులు మరియు సాంస్కృతికంగా వారికి అనువైన సాంకేతిక అంశాలను కనుగొని, అవసరాన్ని బట్టి వాటి బదిలీకి కృషి చేయాలి. పర్యావరణ అనుకూల విధానానికి (ఇకో-సిస్టమ్ అప్రోచ్) లోబడి చేపలవేట, మత్స్యపరిశ్రమ నిర్వహణ మరియు ఇతరత్రా అంశాల్లో వాతా వరణపరంగా సుస్థిరమైన పద్ధతులను (ఉదాహర ణకు ఉత్పత్తి సాధనాలైన నీరు, వంటచెరకు మొదలైన వాటి వృదాను అరికట్టాలి) అభివృద్ధి చేయాలి.

7.6 చిన్న తరహా మత్స్య ఉత్పత్తులకు స్థానిక, జాతీయ, అంతర్జాతీయ మార్కెట్ల అందుబాటు, మరియు న్యాయబద్ధమైన మరియు ఎటువంటి వివక్షతలకు తావులేని వర్తక అవకాశాల కల్పనకు ప్రభుత్వాలు ప్రయత్నించాలి. చిన్న తరహా మత్స్య పరిశ్రమల నుండి వచ్చే ఉత్పత్తులకు ప్రత్యేకించి ప్రాంతీయ వర్తకానికి మద్దతునిస్తూ, వర్తక నియంత్ర ణలు, నిబంధనలను ప్రవేశపెట్టడానికి ప్రభుత్వాలు కలసికట్టుగా పనిచేయాలి, ఈ సందర్భంలో ప్రపంచ కార్మిక సంస్థ (డబ్ల్యు.టి.ఒ.) క్రింద చేసుకొన్న ఒప్పందాలను పరిగణలోకి తీసుకోవాలి, అలాగే, ఎక్కడ అవసరం అనిపిస్తే అక్కడ హక్కులు మరియు బాధ్యతలను దృష్టిలో పెట్టుకోవాలి.

7.7 చేపలు మరియు చేప ఉత్పత్తులపై అంతర్జాతీయ వర్తకం చూపే ప్రభావం మరియు స్థానిక చిన్నతరహా మత్స్యపరిశ్రమలు, మత్స్య కార్మికులు మరియు వారి సముదాయాలపై నేరుగా వెూపే భారాన్ని (ప్రతికూలతను) ప్రభుత్వాలు పరిగణలోనికి తీసుకొని, తగు రక్షణ కల్పించాలి. అంతర్జాతీయ చేపల వర్తకం మరియు ఉత్పత్తుల ఎగుమతి - తమ పౌష్టికాహారం కొరకు, తమ ఆరోగ్యం మరియు నాణ్యమైన జీవనం (సంక్షేమం) కొరకు ఈ మత్స్య సంపదే ప్రధాన ఆధారంగావున్న ప్రజలు,అలాగే ఇతర ఆహారవనరులేవీ సిద్ధంగా అందుబాటులోలేని లేక భరించగల స్థితిలో లేని ప్రజలపై ఈ వర్తకం తీవ్రంగా ప్రభావం చూపకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై వుంది.

7.8 ప్రభుత్వాలు, స్మాల్ స్కేల్ ఫిషరీస్ పాత్రదారులు ఈ వ్యాపార గొలుసుకట్టులోని ఇతర పాత్రదారులు అంతర్జాతీయ వర్తకం ద్వారా సమకూరిన లాభాలు అందరికీ సముచితమైన రీతిలో పంపిణీ కావాలని గుర్తించాలి. మార్కెట్టు గిరాకీ మూలంగా మత్స్యవనరులను మితిమీరి సేకరించడం వల్ల వాటి సుస్థిరత, ఆహార భద్రత మరియు పౌష్టికాహారం దెబ్బతినే పరిస్తితి రాకుండా నివారించే సమర్ధవంతమైన మత్స్యపరిశ్రమల నిర్వహణ వ్యవస్థలను ప్రభుత్వాలు తప్పక ఏర్పాటుచేయాలి. ఆ విధమైన నిర్వహణ వ్యవస్థలలో పోస్ట్-హార్వెస్ట్ కార్యకలాపాలలో చేపట్టే పద్ధతులు, విధానాలు మరియు చర్యలు బాధ్యతాయుత ఎగుమతుల ద్వారా వచ్చే ఆదాయం చిన్నతరహా మత్స్యపరిశ్రమలు మరియు ఈ వ్యాపార గొలుసుకట్టు (వాల్యూ చైన్) లోని ఇతరులకు కూడా న్యాయబద్ధంగా ప్రయోజనాలు సమకూరేలాగా చేపట్టే చర్యలు ఇందులో అంతర్భాగం కావాలి.

7.9 అంతర్జాతీయ వర్తకం, వాతావరణం, చిన్న తరహా మత్స్యపరిశ్రమల సంస్కృతి, జీవనోపాదులు మరియు ఆహారభద్రతకు సంబందించిన ప్రత్యేక అవసరాలపై ఎటువంటి దుష్ప్రభావాలను చూపకుండా, వీటికి సంబందించిన సమస్యలను న్యాయబద్ధంగా పరిష్కరించడానికి పర్యావరణ, సామాజిక మరియు సంబందిత ఇతర అంచనాలతో సహా అవసరమైన విధానాలుమరియు నియమనిబంధనలను ప్రభుత్వాలు ఏర్పరచాలి. ఈ విధానాలు మరియు పద్ధతుల విషయంలో సంబందిత భాగస్వాములతో సంప్రదింపులు ఒక భాగం కావాలి.

7.10 ప్రభుత్వాలు సంబందిత మార్కెట్టు మరియు వర్తక సమాచారం చిన్నతరహా మత్స్య పరిశ్రమలోని కార్యకలాపాల గొలుసుకట్టు (వాల్యూ చైన్) లోని భాగస్వాములు (స్టేక్ హోల్డర్స్) అందరికీ అందుబాటులో ఉండేటట్లు చూడగలగాలి. మార్కెట్టు పరిస్థితులకు అనుగుణంగా ఎప్పటికప్పుడు సర్దుబాట్లు చేసుకోవడానికి వీలుగా చిన్నతరహా మత్స్యపరిశ్రమల్లోని స్టేక్-హోల్డర్స్ కచ్చితమైన మార్కెట్టు సమాచారం ఎప్పటికప్పుడు తాజాగా తెలుసుకొనగలిగే స్థితిలో ఉండాలి. ఇందుకు అవసరమైన శక్తిసామర్థ్యాల అభివృద్ధి కూడా అవసరం. కాబట్టి చిన్న తరహా మత్స్య పరిశ్రమల భాగస్వాములందరూ, ముఖ్యంగా మహిళలు, బడుగు, బలహీన వర్గాల ప్రజలు తదనుగుణంగా మార్పు చెందాలి, ప్రపంచ స్థాయి మార్కెట్టు సరళి మరియు స్థానిక పరిస్థితులను బట్టి న్యాయబద్ధమైన ప్రయోజనాలను పొందాలి, ప్రతికూల ప్రభావాలవల్ల సంభవించ బోయే నష్టాలను సాధ్యమైనంతమేర తగ్గించుకోవాలి.

## 8. లింగపరమైన సమానత్వం (జెండర్ ఈక్వాలిటీ)

8.1 లింగపరమైన (జెండర్) సమానత్వమును సాధించదానికి అందరూ కలసికట్టుగా దీక్షతో పని చేయవలసి అవసరం ఉందని అన్నిపార్టీలు గుర్తించాలి. అలాగే ఈ జెండర్ స్పృహను ఒక ప్రధాన అంశంగా చిన్నతరహా మత్స్యపరిశ్రమల అభివృద్ధి వ్యూహాలన్నింటా భాగం చెయ్యాలి. లైంగిక సమానత్వమును సాధించడానికి ఈ వ్యూహాలు ఆయా సాంస్కృతిక సంధార్భాలను బట్టి భిన్నరకాల సంస్కృతులకు భిన్న విధానాలు అవసరం, ఎక్కడైనా మహిళలకు వ్యతిరేకంగా వివక్షతను చూపే పద్ధతులు వున్నట్లయితే వాటిని తప్పక తొలగించాలి.

8.2 అంతర్జాతీయ మానవ హక్కుల చట్టం క్రింద నిర్వర్తించ వలసిన బాధ్యతలకు అనుగుణంగా ప్రభుత్వాలు తమ బాధ్యతలను ఏర్పరచుకోవాలి. సి.ఇ.డి.ఎ.డబ్ల్యూ (CEDAW)తో సహా, తాను సభ్యురాలుగావున్న ఇతర సంబందిత ఒప్పందాల క్రింద అనుసరించాల్సివున్న అన్ని ప్రమాణాలను ప్రభుత్వాలు తప్పక అమలు చేయాలి అలాగే బీజింగ్ ప్రకటనను కూడా దృష్టిలో పెట్టుకొని కార్యాచరణకు తగిన వేదికను రూపొందించాలి. చిన్నతరహా మత్స్యపరిశ్రమల కార్యకలాపాలను నిర్దేశించే విధానాల రూపకల్పనకు సంబందించిన విధాన నిర్ణయ ప్రక్రియలలో మహిళల సమాన భాగస్వామ్యానికి ప్రభుత్వాలు కృషి చేయాలి. ఈ విధానాల అమలు ప్రక్రియలలో సి.ఎస్.ఒ. (పౌర సంఘాల) లకు తగిన అవకాశాలను ముఖ్యంగా మహిళా మత్స్యకార్మికులకు, వారి సంఘాలకు తగిన స్థానం కల్పించడానికి, మరియు మహిళా వ్యతిరేక వివక్షతా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వాలు నిర్ధిష్ట ప్రమాణాలను చేపట్టాలి. మత్స్యకార సంఘాలలో పాల్గొనేటట్లు మత్స్యకార మహిళలను ప్రోత్స హించాలి, అలాగే సంబందిత సంస్థల అభివృద్ధికి అవసరమైన సహకారాన్ని అందించాలి.

8.3 లింగపరమైన సమానత్వము (జెండర్ ఈక్వాలిటీ) ను తెలియజేసే విధానాలు, చట్టాలను ప్రభుత్వాలు ఏర్పాటుచేయాలి, అలాగే సామాజిక, ఆర్థిక మరియు సాంస్కృతిక అంశాలను పరిగణ లోనికి తీసుకొని, లింగపరమైన సమానత్వమునకు అనుగుణంగాలేని చట్టాలు, విధానాలు మరియు ప్రమాణాలను అవసరాన్ని బట్టి సవరించుకోవాలి. జెండర్ సమానత్వమును సాధించే కార్యక్రమాలను అమలు జరపడంలో ప్రభుత్వాలు ముందంజలో వుండాలి, అలాగే సిబ్బంది విస్తరణ కొరకు జరిపే నియమకాలలో స్త్రీ, పురుషులిద్దరిని ఉద్యోగాల్లోకి తీసుకోవాలి. మత్స్యపరిశ్రమలకు న్యాయ సంబందమైన సహాయసహకారాలతో సహా, కార్య కలాపాల విస్తరణ, సాంకేతిక సేవల అందుబాటు మొదలైన విషయాల్లో స్త్రీ, పురుషుల మధ్య సమానత్వం పాటించేలా ప్రభుత్వాలు తగు చర్యలు తీసుకోవాలి. మహిళల స్థితిగతులను మెరుగుపరచడానికి మరియు లింగపరమైన సమానత్వమును సాధించడానికి ఏర్పాటు చేసిన చట్టాలు, విధానాలు, మరియు చర్యల ప్రభావాన్ని అంచనా వేయడానికి తగు కార్యనిర్వాహక మూల్యాంకన వ్యవస్థలను అభివృద్ధి చేయడానికి అన్ని పార్టీలు తోడ్పడాలి.

8.4 చిన్నతరహా మత్స్యపరిశ్రమలలోని మహిళల పనికి తోడ్పడే ముఖ్యమైన మరియు సరియైన సాంకేతిక పరిజ్ఞాన అభివృద్ధిని అన్ని రకాల పక్షాలు ప్రోత్సహించాలి.

## 9. ప్రకృతి విపత్తులు మరియు వాతావరణ మార్పులు

9.1 పర్యావరణ మార్పులను ఎదుర్కొన వలసిన అవసరాన్ని ప్రభుత్వాలు గుర్తించాలి. ఈ సందర్భంగా చిన్నతరహా మత్స్యపరిశ్రమల సుస్థిరత, అందుకు తక్షణం, తప్పనిసరిగా చేపట్టాల్సిన చర్యలను వాతావరణ పరివర్తనపై ఐక్యరాజ్య సమితి సదస్సు (UNFCCC) ఉద్దేశ్యాలు మరియు నియమనిబంధనలకు అనుగుణంగా చేపట్టాలి. అలాగే సుస్థిరాభివృద్ధి పైఐక్యరాజ్య సమితి సదస్సు (రియో+20) ఫలితంగా రూపొందిన డాక్యుమెంట్ మేము కోరు కొంటున్న భవిష్యత్తు (ఫ్యూచర్ ఉయ్ వాంట్) ను కూడా దృష్టిలో పెట్టుకోవాలి.

9.2 చిన్నతరహా మత్స్యపరిశ్రమలపైన ప్రకృతిసిద్ధమైన మరియు మానవ ప్రమేయం (జోక్యం) వల్ల సంభవించే విపత్తులు మరియు వాతావరణ పరివర్తన ప్రభావాల మధ్య స్పష్టమైన తేడాను అన్ని పక్షాలు తప్పక గుర్తించాలి. మత్స్య పరిశ్రమలలో వాతావరణ పరివర్తన సమస్యలను పరిష్కరించే విధానాలు మరియు ప్రణాళికలను ప్రభుత్వాలు కచ్చితంగా అభివృద్ధి చేయాలి. ముఖ్యంగా ఆయా పరిస్థితులను బట్టి, ఎడాప్టేషన్ & మిటిగేషన్ (సర్దుబాటు & ప్రభావాల తగ్గింపు) కు సమర్ధవంతమైన వ్యూహాలను, అదేవిధంగా ఆదిమ ప్రజలు, స్త్రీలు, పురుషులతో సహా, మత్స్యకార సముదాయాలన్నిటితోనూ సమర్థ వంతంగా, సమగ్రంగా సంప్రదింపులు జరిపి, వారిలో విపత్తులను ఎదుర్కొనే సంసిద్ధతను పెంపొందించాలి. ఈ విషయంలో బలహీన, అట్టడుగు వర్గాలపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి. ఈ వాతావరణ పరివర్తన, ఆహార భద్రత, పౌష్టికాహారం, గృహవసతి మరియు జీవనోపాదులపై అధికంగా ప్రభావాన్ని చూపే చిన్న చిన్న దీవుల్లో (ఐలాండ్స్) నివసించే చిన్నతరహా మత్స్యకార సముదాయా లకు ప్రత్యేక సహకారాన్ని అందించాలి.

9.3 చిన్నతరహా మత్స్యపరిశ్రమలపై ప్రకృతి విపత్తులు మరియు పర్యావరణ పరివర్తన చూపే ప్రభావం మూలంగా సంభవించే సమస్యల పరిష్కారానికి, వివిధ రంగాల సమిష్టి కృషితో పాటు, ఒక సమగ్ర, సంపూర్ణ మరియు బహుముఖ విధాన అవసరాన్ని అన్ని పక్షాలు గుర్తించాలి. మత్స్య కార్యకలాపాలతో సంబంధంలేని, మానవ ప్రమేయ కారకాల మూలంగా సంభవించే సమస్యలు - కాలుష్యం, తీర ప్రాంత కోత, కోస్తాతీర ఆవాసాల వినాశనం వంటి విపత్తులు చేపలవేట సముదాయాల జీవనోపాధులను మరియు వాతావరణ మార్పులకు సర్దుబాటు చేసుకొనడంలో వారికుండే పరిమిత సామర్థ్యాన్ని ఇవి బాగా దెబ్బ తీస్తాయి. కాబట్టి వీటి పరిష్కారానికి ప్రభుత్వాలు, సంబందిత పక్షాలన్నీ కలసి నివారణా చర్యలను తప్పక చేపట్టాలి.

9.4 వాతావరణ పరివర్తనప్రభావం లేక ప్రకృతిసిద్ధమైన మరియు మానవ ప్రమేయం మూలంగా సంభవించే విపత్తుల బారి నుండి చిన్నతరహా మత్స్యపరిశ్రమలలోని సముదాయా లను రక్షించేందుకు తగిన సహాయ సహకారాలను అందించడం పట్ల ప్రభుత్వాలు సానుకూలంగా స్పందించాలి. ఇందుకు ఎడాప్టేషన్ & మిటిగేషన్ మరియు సహాయక ప్రణాళికలుఏవి అవసరమైతే వాటిని సిద్ధం చెయ్యాలి.

9.5 మానవ ప్రమేయం మూలంగా సంభ వించిన విపత్తులు చిన్నతరహా మత్స్యపరిశ్రమలపై ప్రభావం చూపినప్పుడు, అందుకు కారణమైన పార్టీ ఆ నష్టానికి బాధ్యత వహించాలి.

9.6 వాతావరణ మార్పు మరియు ప్రకృతి విపత్తులు, పోస్ట్-హార్వెస్ట్ కార్యకలపాలు మరియు

చేపల రకాలు మరియు పరిమాణం, చేపల నాణ్యత మరియు గుల్ల ప్రాణుల/చేపల్లో మార్పులకు కారణమై, అది మార్కెట్లు ఉప-రంగం మరియు మార్కెట్లు ఔట్ లెట్స్ (దుకాణాలు) పై చూపే ప్రభావాలు పలు రకాలుగా ఉండవచ్చు, వీటిని అన్ని పార్టీలు పరిగణలోనికి తీసుకోవాలి. ప్రతికూల ప్రభావాలను సాధ్యమైనంతవేంర తగ్గించుకోవడానికి చేపట్టాల్సిన సర్దుబాటు చర్యల విషయంలో ప్రభుత్వాలు చిన్నతరహా మత్స్య పరిశ్రమలలోని భాగస్వాములకు తగు సహకారం అందించాలి. క్రొత్త సాంకేతిక పరిజ్ఞానాలేవైనా ప్రవేశపెట్టదలచు కొన్నప్పుడు, అవి సాధ్యమైనంత సరళంగా వుండి, భవిష్యత్తులో మత్స్య జాతులు మరియు ఉత్పత్తులు మరియు మార్కెట్ల విషయంలో వచ్చే మార్పులు మరియు పర్యావరణ పరమైన మార్పులకు అనుగుణంగా సర్దుబాట్లు చేసుకొనేందుకు వీలు కల్పించేవిగా ఉండాలి.

9.7 అత్యవసర పరిస్థితుల్లో ప్రతిస్పందన మరియు విపత్తుల నెదుర్కొనే సంసిద్ధతలకు చిన్నతరహా మత్స్య పరిశ్రమలతో సంబంధం ఏమిటనేది ప్రభుత్వాలు స్పష్టంగా అర్థం చేసుకొని, రిలీఫ్ డెవలప్మెంట్ కంటినమ్ (ఉపశమన సహాయాల అభివృద్ధి) భావనను దీనికి వర్తింప చేయాలి. అత్యవసర పరిస్థితులున్నప్పుడు, తక్షణ ఉపశమన సేవల దశ, మరియు పునరావాసం, పునర్నిర్మాణాలతో పాటు ఆ అత్యవసర పరిస్థితి కాలానికి దీర్ఘకాలిక అభివృద్ధి లక్ష్యాలను దృష్టిలో పెట్టుకొని చర్యలు చేపట్టడం అవసరం, మరియు రికవరీలో భవిష్యత్తులో ఎదురుకాబోయే విపత్తుల్లో నష్టాలను సాధ్యమైనంతమేర తగ్గించ గలిగే చర్యలు కూడాభాగంగా ఉండాలి. ప్రకృతి విపత్తులకు తక్షణ స్పందన మరియు పునరావాసాల విషయంలో గతం కన్నా మెరుగైన నిర్మాణం (బుల్డ్ బాక్ బెటర్) అనే భావనను అమలు చేయాలి.

9.8 వాతావరణ పరివర్తనకు సంబంధించిన పరిష్కార ప్రయత్నాలలో చిన్నతరహా మత్స్య పరిశ్రమల పాత్రను అన్ని పక్షాలు గుర్తించి, ప్రోత్సహించాలి. సమర్థవంతమైన ఇంధన (ఎనర్జి) వినియోగాన్ని ఈ ఉప-రంగం అంతటా - చేపలవేట, చేపలవేట తదుపరి, మార్కెటింగ్ మరియు పంపిణీ ఈ మొత్తం కార్యక్రమాల పరంపర (వాల్యూ చైన్) అంతటా పెంపొందించాలి.

9.9 ఎడాప్టేషన్ (సర్దుబాటు) నిధులు, సౌకర్యాలు మరియు/లేక వాతావరణ పరివర్తనకు సాంస్కృతికంగా అనుగుణమైన సర్దుబాటు (ఎడాప్టేషన్)కు తగిన సాంకేతిక పరిజ్ఞానలు ఏవి అవసరమైతే అవి చిన్నతరహా మత్స్య పరిశ్రమలకు పారదర్శకంగా అందుబాటులోకి వచ్చేటట్లు ప్రభుత్వాలు తగు చర్యలు తీసుకోవాలి.

# విభాగం (పార్ట్) 3

## ఒక సానుకూల వాతావరణం & సహకారాత్మక అమలుకు హామీ

### 10. విధానపరంగా సామరస్యం, సంస్థాగతంగా సమన్వయం మరియు సహకారం

10.1 ప్రభుత్వ విధానాలు, జాతీయ చట్టం, అంతర్జాతీయ మానవ హక్కుల చట్టం, ఇతర అంతర్జాతీయ సాధనాల (ఇన్ స్ట్రుమెంట్స్) తో పరస్పరం సహకరించుకొనేలా ఉండాలి, అలాగే వాటితో సామరస్యాన్ని కలిగి వుండాల్సిన అవసరాన్ని గుర్తించి, ఆ దిశగా కృషి చేయాలి. ఈ సందర్భంగా ఆదిమ ప్రజలు, ఆర్థికాభివృద్ధి విధానాలు, ఇంధన శక్తి (ఎనర్జి), విద్య, ఆరోగ్యం మరియు గ్రామీణ విధానాలు, పర్యావరణ రక్షణ, ఆహార భద్రత మరియు పౌష్టికాహార విధానాల్కు శ్రామికులు మరియు ఉద్యోగ విధానాల్కు వర్తక విధానాల్కు ప్రకృతి విపత్తుల నిర్వహణ మరియు (డి.ఆర్. ఎం.) మరియు పర్యావరణ పరివర్తన సర్దుబాటు (సి.సి.ఎ.) విధానాలు మత్స్యపరిశ్రమలకు సౌకర్యాల అందుబాటు మరియు ఇతర మత్స్య పరిశ్రమల రంగం యొక్క విధానాల్కు ప్రణాళికలు, కార్యా చరణ చర్యలు మరియు చిన్నతరహా మత్స్యపరి శ్రమలకు చెందిన సముదాయాలలో సమగ్ర అభివృద్ధిని పెంపొందించే పెట్టుబడులు: ఈ విషయాలన్నిటినీ ఈ కృషిలో కలుపుకోవాలి, లింగపరమైన సమానత్వం మరియు న్యాయ బద్ధతలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి.

10.2 అవసరాన్ని బట్టి ప్రభుత్వాలు జల ప్రవేశమునకు సంబంధించిన విధానాలను/ ప్రణాళికలను అభివృద్ధిచేసి, అమలు పరచాలి. ఈ ప్రణాళికీకరణలో మంచినీటి వనరులు మరియు సముద్ర జలాలు రెండూ ఉండాలి. ఈ సందర్భంగా, సమగ్ర కోస్తాతీర మండలి నిర్వహణలో చిన్నతరహా మత్స్య పరిశ్రమల ఆసక్తులను మరియు పాత్రను కచ్చితంగా పరిగణలోనికి తీసుకోవాలి. అవసరాన్ని బట్టి సంప్రదింపులు, భాగస్వామ్యం మరియు ప్రజల్లో విస్తృత ప్రచారం ఏదైతే అది చేపట్టడం ద్వారా జెండర్ స్పృహ కలిగిన విధానాలను మరియి రెగ్యులేటెడ్ స్పేషియల్ ప్లానింగ్ (స్థల వినియోగ క్రమబద్ధీకరణ) పై చట్టాలను అభివృద్ధి చేయాలి. అవసరాన్ని బట్టి, సాధారణ ప్రణాళికావ్యవస్థలలో చిన్నతరహా చేపలవేట పరిశ్రమ సముదాయాలు మరియు ఇతర సముదాయాలు ఉపయోగించే ప్రణాళికి కరణ, ప్రాదేశిక అభివృద్ధి పద్ధతులను మరియు వారి సంప్రదాయ బద్ధమైన టెన్యూర్ వ్యవస్థలు మరియు ఆయా కమ్యూనిటీల లోపాలే ఉమ్మడిగా తీసుకొనే విధాన నిర్ణయ ప్రక్రియలతో సహా పరిగణలోనికి తీసుకోవాలి.

10.3 సముద్ర మరియు మంచినీటి వనరులు మరియు వాతావరణ వ్యవస్థలపై ప్రభావాన్ని చూపే విధానాలన్నిటి మద్య సత్సంబందాలు, పరస్పర సమన్వయ, సామరస్యాలు ఉండేటట్లు చూడదానికి మరియు మత్స్యపరిశ్రమలు, వ్యవసాయం మరియు ఇతర సహజ వనరులకు సంబందించిన విధానాలన్నీ కలసి ఈ రంగాల నుండి ఒనగూరే పరస్పర ఆధారిత జీవనోపాధులను పెంపొందించడానికి సహాయ పడేలా ప్రభుత్వాలు నిర్దిష్ట విధానపరమైన ప్రమాణా లను చేపట్టాలి.

10.4 ఒక ఇకో-సిస్టమ్ ను ఉపయోగించి, ఒక దీర్ఘకాలిక దృష్టి (విజన్) తో సుస్థిర చిన్నతరహా మత్స్య పరిశ్రమల అభివృద్ధికి మరియు ఆకలి, పేదరిక నిర్మూలనకు ఈ ఫిషరీస్ విధానం హామీ కల్పించేలా ప్రభుత్వాలు కృషి చేయాలి. ఈ విధానపరమైన చట్రం (పాలసీ ఫ్రేమ్ వర్క్)

మొత్తం మీద చూసినప్పుడు ఈ దీర్ఘకాలిక విజన్ మరియు చిన్నతరహా మత్స్యపరిశ్రమలు మరియు మానవ హక్కులకు సంబంధించినపాలసీ ఫ్రేమ్ వర్క్‌లతో సమన్వయం కలిగి ఉండాలి, ఈ విషయంలో బడుగు,బలహీన వర్గాలపై ప్రత్యేక దృష్టిని పెట్టాలి.

10.5 ప్రభుత్వాలు సంస్థాగతమైన నిర్మాణాల మరియు పరస్పర సంబంధాల ఏర్పాటు మరియు అభివృద్ధికి కృషి చేయాలి - విధానపరమైన సమన్వయమును సాధించడం, వివిధ రంగాల మధ్య సత్సంబంధాలు నెలకొల్పడం మరియు మత్స్యపరిశ్రమల రంగంలో సంపూర్ణమైన మరియు అంతర్గ్రాహక (ఇన్ క్లూజివ్) ఇకో-సిస్టమ్ ను అమలుపరచడానికి అవసరమైన స్థానిక-ప్రాంతీయ-అంతర్జాతీయ సహా-సంబంధాలను మరియు సమాఖ్య (నెట్ వర్క్స్) లను ఏర్పాటు చేయడం మొ.వి దీనిలోకి వస్తాయి. అదేసమయంలో చిన్నతరహా మత్స్యపరిశ్రమల సముదాయాల విషయంలో ప్రభుత్వ అధికారులు, వ్యవస్థలు నిర్వర్తించాల్సిన సుస్పష్టమైన విధులు మరియు వారిని సంప్రదించడానికి కచ్చితంగా నిర్వచించ బడిన విధివిధానాలు ఉండాల్సిన అవసరం ఎంతైనా వుంది.

10.6 చిన్నతరహా మత్స్యపరిశ్రమల భాగ స్వాములు (స్టేక్ హోల్డర్స్), మత్స్యకారుల సహకార సంఘాలు మరియు పౌర సంఘాల (సి.ఎస్.ఒ.) తో సహా, తమ వృత్తి సంఘాల మధ్యన పరస్పర సహాయసహకారాలను పెంపొందించాలి. అను భవాలనుమరియు సమాచారాన్ని పరస్పరం పంచుకోవడానికి మరియు చిన్నతరహా చేపలవేట సముదాయాలకు సంబంధించిన విధానాలు మరియు నిర్ణయ ప్రక్రియలలో వారి భాగస్వామ్యాన్ని పెంపొందించేందుకు అవసరమైన సమాఖ్యలను మరియు వేదికలను వారు ఏర్పాటు చేయాలి.

10.7 చిన్నతరహా మత్స్యపరిశ్రమల సమర్థ వంతమైన నిర్వహణకు తోడ్పడగలిగే సరియైన స్థానిక పరిపాలనా వ్యవస్థలను గుర్తించి, ఇకో-సిస్టమ్‌ను పరిగణలోనికి తీసుకొని, జాతీయ చట్టాలకు అనుగుణంగా ప్రభుత్వం అభివృద్ధి చేయాలి.

10.8 సుస్థిరమైన చిన్నతరహా మత్స్యపరిశ్రమల అభివృద్ధికి ప్రభుత్వాలు స్థానిక, ప్రాంతీయ, అంత ర్జాతీయ స్థాయిలలో సహకారమును పెంపొందిం చాలి. అదేవిధంగా, ప్రాంతీయ, జాతీయ మరియు అంతర్జాతీయ సంస్థలు చిన్నతరహా మత్స్యపరిశ్ర మల ఆవగాహనా సామర్థ్యాల పెంపునకు అవస రాన్ని బట్టి సహాయ సహకారాలను, శిక్షణలను, అలాగే ప్రాంతీయ, జాతీయ, అంతర్జాతీయ స్థాయి విషయాలలో పరస్పరం అంగీకరించిన సాంకేతిక పరిజ్ఞానాల బదిలీతో సహా ఈ ఉప-రంగానికి అవసరమైన సహకారాన్ని అందించాలి.

## 11. సమాచారం, పరిశోధన మరియు భావ ప్రసారం (కమ్యూనికేషన్)

11.1 ప్రభుత్వాలు ఫిషరీస్ సంబంధించి సమాచార (డేటా) సేకరణ వ్యవస్థలను ఏర్పాటు చేయాలి, చిన్నతరహా మత్స్యపరిశ్రమల సుస్థిర నిర్వహణపై తీసుకొన్న నిర్ణయాలకు సంబంధించి జీవ-పర్యావరణ, సామాజిక, సాంస్కృతిక మరియు ఆర్థిక సమాచారంతో సహా, మత్స్యనిల్వలకు సంబంధించిన సమాచారంతో సహా, పారదర్శక పద్ధతిలో పర్యావరణ వ్యవస్థల (ఇకో-సిస్టమ్) సుస్థిరతను సాధించే ఉద్దేశ్యంతో సేకరించాలి. అధికారిక లెక్కల్లో సమాచారమంతా ఏకమొత్తంగా కాకుండా లింగపరమైన (జెండర్) సమాచారాన్ని విడివిడిగా సేకరించేందుకు కృషి

జరగాలి. అదేవిధంగా, చిన్నతరహా మత్స్య పరిశ్రమల ప్రాముఖ్యతను సామాజిక, ఆర్థిక అంశాలతో సహ రకాల అంశాలను విడివిడిగా చాలా స్పష్టంగా అర్థంచేసుకోవడానికి, కళ్ళకు కట్టినట్లుగా చూప డానికి ఈ డేటా అవకాశం కల్పించాలి.

11.2 సమర్థవంతమైన నిర్ణయాలు గైకొనడానికి భావప్రసారం (కమ్యూనికేషన్) మరియు సమాచారం ఎంత ముఖ్యమో స్టేక్ హోల్డెర్స్ మరియు చిన్నతరహా మత్స్యపరిశ్రమల సముదాయాలకు చెందిన వారందరూ కచ్చితంగా అర్థం చేసుకోవాలి.

11.3 ప్రభుత్వాలు అవినీతిని నిర్మూలించ డానికి - ముఖ్యంగా పారదర్శకతను సాధ్యమైనంత ఎక్కువగా పెంపొందించడానికి, విధాన నిర్ణయ కర్తలను వాటికి జవాబుదారులను చేయడం, మరియు నిర్ణయాలు నిష్పాక్షికంగా ఉండేటట్లు చూడడం , మరియు ఈ విధాన నిర్ణయ ప్రక్రియ లలో చిన్నతరహా మత్స్యపరిశ్రమల సముదాయాలు సరియైన రీతిలో పాలుపంచుకొనేటట్లు చూడడం మరియు వారితో మంచి కమ్యూనికేషన్ జరిగేటట్లు చూడడం అవసరం.

11.4 చిన్నతరహా మత్స్యపరిశ్రమల సముదాయాలు తగినంత విజ్ఞానాన్ని కలిగివుండే, ఇతరులకు అందించగలిగే మరియు సంగ్రహించ గలిగే సముదాయలుగా అన్ని పక్షాలవారు తప్పక గుర్తించాలి. చిన్నతరహా మత్స్యపరిశ్రమల సముదాయాల వారికి తగిన సహకారం అందించ డానికి, అలాగే వారు ప్రస్తుతం ఎదుర్కొంటున్న సమస్యలను తట్టుకొని, తమ జీవనోపాధిని మెరుగుపరచుకొనే సాధికారతను వారిలో సాధించ డానికి, చిన్నతరహా మత్స్యపరిశ్రమల సముదాయాలు, వారి సంఘాలు సరియైన సమాచారాన్ని అందిపుచ్చుకోవలసిన అవసరం చాలా వుందని అన్ని పక్షాలవారు అర్థంచేసుకోవాలి. ఈ సమాచార సంబంద అవసరాలు సాధారణంగా ఆయా సముదాయలు ఎదుర్కొంటున్న సమస్యలకు సంబందించినవై ఉంటాయి. వీటిలో మత్స్యపరిశ్రమ లకు మరియు వారి జీవనోపాధులకు సంబందించిన బ్రతుకుతెరువుఅంశాలు, అలాగే న్యాయ, ఆర్థిక, సామాజిక మరియు సాంస్కృతిక అంశాలు అనేకం ఉంటాయి.

11.5 ప్రభుత్వాలు, చట్టవ్యతిరేక, అనధికారిక మరియు నియంత్రణారహిత (ఐ.యు.యు.) చేపలవేట సమాచారంతో సహా, చిన్నతరహా మత్స్య పరిశ్రమల బాద్యతాయుత, సుస్థిర అభివృద్ధికి కావలసిన సమాచారం మొత్తం వీరికి అందు బాటులో వుండేటట్లు చూడాలి. ప్రకృతి విపత్తుల వల్ల ఎదురయ్యే ఇబ్బందులు, వాతావరణ మార్పులు, జీవనోపాది మరియు ఆహార భద్రత లకు సంబందించి, పరస్పర సంబందం కలిగివుండే సమాచారమంతా దీనిలో ఉండాలి. ఈ విషయంలో బడుగు, బలహీన వర్గాల ప్రజలపై ప్రత్యేక శ్రద్ద పెట్టాలి. అసలు సమాచారమేలేని పరిస్థితి నుండి కనీస సమాచార (డేటా) అవసరాలైనా తీర్చగలిగే సమాచార వ్యవస్థలను అభివృద్ది చేయాలి.

11.6 ఆదిమ ప్రజలతో సహా, చిన్నతరహా మత్స్య పరిశ్రమల విజ్ఞానం (నాలెడ్జ్), సంస్కృతి, సంప్రదా యాలు మరియు ఆచారాలను అన్ని పక్షాలవారు గుర్తించాలి, సరైన వాటిని ప్రోత్సహించాలి, అలాగే భాధ్యతాయుతమైన స్థానిక పరిపాలన మరియు సుస్థిర అభివృద్ది ప్రక్రియలలో వీరు పాల్గొనేటట్లు చూడాలి, అలాగే మహిళా మత్స్యకారులు మరియు మత్స్యకార్మికుల విజ్ఞానాన్ని(నాలెడ్జ్) తప్పక

గుర్తించి, ప్రోత్సహించాలి. సంప్రదాయ మత్స్యకారుల విషయ పరిజ్ఞానం, సాంకేతిక అంశాలలో వారికి గల సామర్థ్యాలపై ప్రభుత్వాలు పరిశోధనలు జరిపి, వాటిని డాక్యుమెంట్ చేయడం ద్వారా మత్స్యవనరుల సుస్థిర రక్షణ, నిర్వహణ మరియు అభివృద్ధికి వాటిని ఎంత వరకూ ఉపయోగించుకోవచ్చో అంచనా వేయడానికి వీలవుతుంది.

11.7 తమ ప్రధాన జీవనాధారం కొరకు చేపలవేట కార్యక్రమాల మీదనే ఆధారపడి బ్రతుకుతున్న ప్రత్యేకించి అదిమాజాతి ప్రజలు మరియు మహిళలతో సహా, చిన్నతరహా మత్స్య పరిశ్రమలసముదాయాలకు ప్రభుత్వాలు మరియు ఇతర సంబందిత పక్షాలన్నీ పూర్తి సహకారాన్ని అందించాలి. దీనిలో భాగంగా అవసరాన్ని బట్టి జల వనరులకు సంబందించిన సంప్రదాయ విజ్ఞానాన్ని మరియు చేపలవేట కార్యక్రమాల్లో ప్రత్యేక నైపుణ్యాలను సేకరించుకోవడానికి, వాటిని క్రమంలో అమర్చుకోవడానికి, నిర్వహించు కోవడానికి, పరస్పరం మార్చు కోవడానికి మరియు అభివృద్ధిచేసుకోవడానికి, అలాగే జల సంబండమైన పర్యావరణ వ్యవస్థలపై పరిజ్ఞానాన్ని మరింత మెరుగుపరచుకోవడానికి సాంకేతిక మరియు ఆర్థిక సహకారాలను అందించాలి.

11.8 సరిహద్దు జల (ట్రాన్స్ బౌండరీ) సంబంధ జీవవనరులపై సమాచారంతో సహా, సంబందిత సమాచార మంతా వీరికి అందుబాటులోకి తేవడానికి నిరంతర సమాచార ప్రసారం మరియు పరస్పర బదిలీకి అవసరమైన వేదికలు మరియు సమాఖ్యల (నెట్ వర్క్స్)ను గ్రామ, ప్రాంతీయ, జాతీయ స్థాయిలలో క్రొత్తగా ఏర్పాటుచేయడం లేక ఉన్నవాటిలో సరైన వాటిని వాడుకోవడాన్ని అన్ని పక్షాలు ప్రోత్సహించాలి. ఈ సమాచార ప్రచారమనేది పై నుండి క్రిందికి, క్రింది నుండి పైకి అన్ని వైపులకు సమాంతరంగా ఉండాలి. వీరికి సంబందించి భిన్న సామాజిక, సాంస్కృతిక మైన కోణాలను దృష్టిలో పెట్టుకొని, వీరితో ఉత్తరప్రత్యుత్తరాలు (కమ్యూనికేషన్) జరపడానికి సరియైన పద్ధతులు, సాధనాలు, మీడియాను ఉపయోగించుకోవాలి మరియు చిన్నతరహా మత్స్యపరిశ్రమల సామార్ద్యాలను అభివృద్ధి చేయాలి.

11.9 ప్రభుత్వాలు మరియు ఇతర పక్షాలు కలసి, చిన్నతరహా మత్స్యపరిశ్రమలపై పరిశోధనను మరియు ఉమ్మడి సహకార, సహభాగ పద్దతిలో సమాచార సేకరణలను తప్పక ప్రోత్సహించాలి, అందుకు అవసరమైన నిధులు కచ్చితంగా అందుబాటులో ఉండేటట్లు చూడాలి. ఈ పరిశోధనల ద్వారా సంపాదించిన జ్ఞానాన్ని విధాన నిర్ణయ ప్రక్రియాలలో ఉపయోగించుకోవడానికి ప్రభుత్వాలు, ఇతర పక్షాలు తప్పక కృషి చేయాలి. పరిశోధనలలోనూ, పరిశోదనా ఫలితాలను ఉపయోగించుకోవడంలోను చిన్నతరహా మత్స్యపరిశ్రమల ప్రజలను భాగస్వాములను చేసేందుకు వారికి అవసరమైన సామర్థ్యాలను అభివృద్ది చేయడానికి పరిశోధనా వ్యవస్థలు మరియు సంస్థలు సహాకరించాలి. వనరుల సుస్థిర వినియోగంలో చిన్నతరహా మత్స్యపరిశ్రమల పాత్ర మరియు ఆహార భద్రత, పౌష్టికాహారం, పేదరిక నిర్మూలన మరియు న్యాయబద్దమైన అభివృద్దిపై ప్రధానంగా దృష్టి పెట్టి, ఒక సంప్రదింపుల ప్రక్రియ ద్వారా పరిశోధనా ప్రాధాన్యతలు నిర్ణయించబడాలి, ఈ విషయంలో డి.ఆర్.ఎం. & సి.సి.ఎ. లను కూడా పరిగణలోనికి తీసుకోవాలి.

11.10 ప్రభుత్వాలు మరియు ఇతర సంబందిత పక్షాలు, వలస మత్స్యకారులు మరియు మత్స్య

కార్మికుల పరిస్థితులతోసహా, మొత్తం పని పరిస్థితులపైనా మరియు వీటిలో పరస్పర సంబంధం ఉన్న ఆరోగ్యం, విద్య, విధాన నిర్ణయం మరియు జెండర్ సంబంధాలను దృష్టిలో పెట్టుకొని మత్స్యపరిశ్రమలలో స్త్రీ, పురుషులకు న్యాయబద్ధమైన ప్రయోజనాలను సమకూర్చే వ్యూహాలను వారికి తెలియజెప్పే అంశాలు మొదలైన వాటిపై పరిశోధనను ప్రోత్సహించాలి. జెండర్ స్పృహ కలిగిన కార్యక్రమా లను చేపట్టడం కోసం చిన్నతరహా మత్స్య పరిశ్రమలలో చేపట్టే విధానాలు, కార్యక్రమాలు మరియు ప్రాజెక్ట్ డిజైన్ దశలోని జెండర్ విశ్లేషణలో ప్రధాన స్రవంతిలోని జెండర్ అంశాలను కూడా అంతర్భాగం చెయ్యాలి. లింగపరమైన అసమానతా సమస్యలను నియంత్రించడానికి మరియు పరిష్కరించడానికి మరియు ఇక్కడ చేపట్టిన కార్యక్రమాలు సామాజిక మార్పు దిశగా ఎలా తోడ్పడుతున్నాయని తెలుసుకోవడానికి జెండర్ సెన్సిటివ్ సూచికలను ఉపయోగించాలి.

11.11 సముద్ర ఆహార ఉత్పత్తులలో చిన్నతరహా మత్స్యపరిశ్రమల పాత్రను సరిగ్గా గుర్తించడానికి ప్రభుత్వాలు మరియు ఇతర పక్షాలు - చేపలు తినడం వల్ల కలిగే పౌష్టికాహార ప్రయోజ నాలపైన, మరియు చేపలు, చేప ఉత్పత్తుల నాణ్యతను ఎలా అంచనా వేయాలి? అనే దానిపైన అవగాహనను పెంపొందించడం కొరకు వినియోగదారుల అవగాహనా కార్యక్రమాల ద్వారా చేపలు, చేప ఉత్పత్తుల వినియోగాన్ని పెంచాలి.

## 12. సామర్థ్యాల అభివృద్ధి (కెపాసిటీ డెవలప్మెంట్)

12.1 చిన్నతరహా చేపలవేట సముదాయాలు అన్ని విధాన నిర్ణయ ప్రక్రియలలో పాల్గొనగలిగే టట్లు ప్రభుత్వాలు మరియు ఇతర పక్షాలు వారిలో సామార్థ్యాలను పెంపొందించాలి. ఇందు కోసం, సరియైన చట్టబద్ధ, ప్రజాస్వామ్యబద్ధ మరియు ప్రాతినిధ్య వ్యవస్థల (నిర్మాణాల)ను సృష్టించడం ద్వారా ఎంతో వైవిద్యం మరియు విస్తృత పరిధిని కలిగిన ఈ స్మాల్ స్కేల్ ఫిషరీస్ ఉప-రంగం మొత్తం, ఇతర మత్స్యకార్యక్రమాల పరంపర (వాల్యూ చైన్) తో సహా, వీటిలో తగురీతిలో ప్రాతినిద్యం వహించేలా చూడాలి. ఈ వ్యవస్థ (స్ట్రక్చర్స్)ల్లో మహిళలకు న్యాయబద్ధమైన ప్రాతినిద్యం కల్పించడంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి. మహిళలకు సంబంధించి ప్రత్యేక సమస్యలపై వారు తమని తాము వేరువేరు స్థాయిల్లో స్వయం ప్రతిపత్తితో వ్యవస్థీకరించుకొనేలా శక్తివంతులను చేయడానికి సరియైన, తప్పనిసరి ప్రత్యేక అవకాశాలను మరియు యంత్రాంగాలను కల్పించాలి.

12.2 చిన్నతరహా మత్స్యపరిశ్రమలు మార్కెట్టు అవకాశాల ద్వారా తగు లాభాలను పొందేలా చేయడానికి ప్రభుత్వాలు, ఇతర భాగస్వాములు వారి సామార్థ్యాలను ఉదాహరణకు అభివృద్ధి కార్యక్రమాల ద్వారా పెంపొందించాలి.

12.3 ప్రస్తుతం వారికున్న తెలివితేటలు (నాలెడ్జ్), నైపుణ్యాల ఆధారంగా వీటిని ఏర్పాటు చేయాలని, ఇవి ద్విముఖంగా అంటే ఒక ప్రక్క జ్ఞానాన్నిపొందేవిగా, మరోప్రక్క ఇచ్చేవిగా ఉండాలని, అలాగే స్త్రీ, పురుషులిద్దరి మరియు బడుగు, బలహీన వర్గాలందరి అవసరాలను తీర్చగలిగిన సరళమైన, సుస్థిర పద్ధతులై ఉండాలని అన్ని పక్షాలు గుర్తించాలి. అంతేకాకుండా, ఈ కెపాసిటీ డెవలప్మెంట్ కార్యక్రమంలో, డి.ఆర్.ఎం. మరియు సి.సి.ఎ. లకు సంబంధించిన అంశాలలో చిన్నతరహా మత్స్యపరిశ్రమలలోని సముదాయాలు ఎదుర్కొనే సమస్యలను తట్టుకొనగలిగే, సరుబాటుచేసు కొనగలిగే సామర్ధ్యాల నిర్మాణం కూడా ఒక భాగం కావాలి.

12.4 చిన్నతరహా మత్స్యపరిశ్రమల సుస్థిర అభివృద్ధి మరియు ఫలవంతమైన ఉమ్మడి-నిర్వహణ (కో-మేనేజ్మెంట్) కు సహకరించే తెలివితేటలు మరియు సామార్ధ్యాలను అవసరాన్ని బట్టి వారిలో పెంపొందించడానికి అన్ని స్థాయిల్లోని ప్రభుత్వ అధికార యంత్రాంగాలు మరియు ఏజన్సీలు కృషి చేయాలి. పరిశోధనతో సహా, పరిపాలన మరియు అభివృద్ధి ప్రక్రియలలో చిన్నతరహా చేపలవేట సముదాయాలతో కలసి నేరుగా పాల్గొనే వికేంద్రీకృత మరియు స్థానిక ప్రభుత్వ వ్యవస్థలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి.

## 13. అమలుకు సహకారం మరియు నియంత్రణ (పర్యవేక్షణ)

13.1 జాతీయ ప్రాధాన్యతలు మరియు పరిస్థితులకు అనుగుణంగా ఈ మార్గదర్శక సూత్రాలను అమలు జరిపేందుకు అన్ని పక్షాలను ప్రోత్సహించడం జరుగుతుంది.

13.2 సహాయ ప్రయోజనాన్ని(ఎయిడ్ ఎఫెక్టివ్ నెస్) మరియు ఆర్ధిక వనరుల బాధ్యతాయుత వినియోగాన్ని ప్రభుత్వాలు మరియు అన్ని పక్షాలు ప్రోత్సహించాలి. ఈ మార్గదర్శక సూత్రాలను అమలుపరచడానికి ప్రభుత్వాలు చేసే స్వచ్ఛంద కృషికి అభివృద్ధి భాగస్వాములు, ఐక్యరాజ్య సమితి ప్రత్యేక ఏజన్సీలు మరియు ప్రాంతీయ సంస్థలు తమ మద్దతును (సౌత్-సౌత్ కో-ఆపరేషన్ ద్వారా కూడా) ఇవ్వాలి. ఆ మద్దతులో సాంకేతిక సహకారం, ఆర్థిక సహాయం, సంస్థాగతమైన సామర్థ్యాల అభివృద్ధి, విజ్ఞానాన్ని పంచుకోవడం, అనుభవాలను బదిలీచేయడం, జాతీయ చిన్నతరహా మత్స్యపరిశ్రమలకు విధానాల అభివృద్ధిలో తోడ్పాటు, సాంకేతిక పరిజ్ఞానం బదిలీ ఏవైనా ఉండవచ్చు.

13.3 ఈ మార్గదర్శక సూత్రాలపై అవగాహనను కల్పించడానికి ప్రభుత్వాలు మరియు ఇతర పక్షాలు అన్నీ కలసికట్టుగా పని చేయాల్సి, చిన్నతరహా మత్స్యపరిశ్రమలలో పని చేస్తున్నవారి ప్రయోజనాల కోసం వీటిని సరళతరం చేసి, స్థానిక భాషలోనికి అనువదించి, వారికి అందించడం ద్వారా కూడా సహకరించవచ్చు. చిన్న తరహా మత్స్యపరిశ్రమలలో మహిళల పాత్ర మరియు జెండర్ సమాచారం సక్రమంగా పంపిణీ కావడానికి మరియు మహిళల హోదాను మరియు వారి పనిని మెరుగుపరచ డానికి తీసుకోవలసిన చర్యలను వెలుగులోనికి తేవడానికి ప్రభుత్వాలు మరియు ఇతర అన్ని పక్షాలు కలసి జెండర్ మీద ఒక నిర్ధిష్టమైన సమాచారాన్ని (సెట్ ఆఫ్ మెటీరీయల్) అభివృద్ధి చేయాలి.

13.4 ఈ మార్గదర్శక సూత్రాలలోని ఉద్దేశ్యాలు మరియు సిఫార్సుల అమలు విషయంలో తమ ప్రగతిని అంచనా వేసుకొనేందుకు సంస్థలకు అవకాశం కల్పించే నియంత్రణా (మోనిటరింగ్ సిస్టమ్) వ్యవస్థల ప్రాముఖ్యతను ప్రభుత్వాలు గుర్తించాలి. జాతీయ ఆహార భద్రత లక్ష్యం క్రింద, ప్రతి ఒక్కరికీ సరిపడినంత ఆహారం పొందే హక్కు ఉన్నట్లు మరియు పేదరిక నిర్మూలనా లక్ష్యం గురించి ప్రగతిశీలకమైన అవగాహనను పెంపొందించుకోవడం వల్ల వారు పొందుతున్న సంతోష ప్రభావాన్ని అంచనా వేయడాన్ని కూడా ఇందులో చేర్చాలి.అదేవిధంగా విధానాల రూపకల్పన మరియు అమలు విషయాలలో అభిప్రాయాలను (ఫీడ్ బాక్) తెలియజేయడానికి పర్యవేక్షణా (మోనిటరింగ్) ఫలితాలను ఎప్పటికప్పుడు అందజేసే యంత్రాంగాలను కూడా ఇందులో చేర్చుకోవాలి. జెండర్ సెన్సిటివ్ విధానాలు, సూచికలుమరియు సమాచారం (డేటా) తో సహా, ఉపయోగించడం ద్వారా

పర్యవేక్షణ (మోనిట రింగ్) లో కూడా జెండర్ ను పరిగణలోనికి తీసుకోవాలి. ఆహార భద్రత మరియు పేదరిక నిర్మూలనా లక్ష్యాలను స్త్రీ, పురుషులిద్దరి విషయం లోనూ సఫలీకృతం చేయడానికి వనరుల సుస్థిర నిర్వహణలో చిన్నతరహా మత్స్యపరిశ్రమల నిజమైన భాగస్వామ్యం గురించి ఒక మెరుగైన అవగాహనకు మరియు డాక్యుమెంటేషన్ కు అవకాశం కల్పించే సహాభాగ అంచనా పద్ధతుల (పార్టీసిపేటరీ ఎసెస్మెంట్ మెథడాలజీ) ను ప్రభుత్వాలు మరియు ఇతర అన్ని పక్షాలు విస్తృత పరచాలి.

13.5 ఈ మార్గదర్శక సూత్రాల (గైడ్ లైన్స్) అమలును పర్యవేక్షించడానికి అవసరాన్ని బట్టి వివిధ రంగాలకు చెందిన ప్రతినిధులు, అలాగే సి.ఎస్.ఒ. (పౌర సంఘాల) నుండి కూడా గట్టి ప్రాతినిధ్యంతో జాతీయ స్థాయి వేదికలను నెలకొల్పడానికి ప్రభుత్వాలు కృషి చేయాలి. ఈ మార్గదర్శక సూత్రాల మరియు పర్యవేక్షణా యంత్రాంగాల అమలు వ్యూహాల అభివృద్ధి మరియు అమలు రెండింటిలోనూ చిన్నతరహా మత్స్యపరిశ్రమలకు చెందిన సముదాయాల చట్ట/న్యాయ బద్ధమైన ప్రతినిధులు తప్పక పాల్గొనాలి.

13.6 ఈ మార్గదర్శక సూత్రాల అమలుకు సహకరించడానికి, ప్రాంతీయ కార్యాచరణ ప్రణాళికలతో ఒక ప్రపంచ స్థాయి సహకార కార్యక్రమ (గ్లోబల్ అసిస్టెన్స్ ప్రోగ్రాం) అభివృద్ధికి ఎఫ్.ఎ.ఒ. కృషి చేయాలి మరియు తగు తోడ్పాటును అందించాలి.

ఆహార భద్రత మరియు పేదరిక నిర్మూలనల దృష్ట్యా చిన్నతరహా మత్స్యపరిశ్రమలసుస్థిర అభివృద్ధి సాధనకు ఈ స్వచ్ఛంద మార్గదర్శక సూత్రాలు,బాధ్యతాయుతమైన మత్స్యపరిశ్రమల ఏర్పాటుకు ఎఫ్.ఎ.ఒ. పొందించిన ప్రవర్తనా నియమావళి -1995 (The code) కి అనుబంధంగా అభివృద్ధి చేయబడ్డాయి.  ఈ కోడ్ లోని ఆయా సూత్రాల మరియు నిబంధనల సమగ్ర సారాంశమును దృష్టిలో పెట్టుకొని, చిన్న తరహా మత్స్య పరిశ్రమల అభివృద్ధికి మరింత మద్దతును, మార్గ దర్శకత్వమును అందించుటకు ఇవి అభివృద్ధిచేయబడ్డాయి.  అదేవిధంగా,ఇప్పటికే ఎంతో ముఖ్య పాత్రను కలిగివున్న ఈ చిన్న తరహా మత్స్య పరిశ్రమలను మరింత వెలుగులోనికి తేవడానికి, గుర్తింపునకు మరియు విస్తరణకు అవసరమైన సహకారాన్ని అందించే ఉద్దేశ్యంతో ఆకలి మరియు పేదరికాల నిర్మూలనకు జాతీయ మరియు అంతర్జాతీయ స్థాయి ల్లో కృషికి తోడ్పడే ఉద్దేశ్యంతో ఈ మార్గ దర్శక సూత్రాలు (గైడ్ లైన్స్) రూపొందించబడ్డాయి. ఈ గైడ్ లైన్స్ బాధ్యతాయు తమైన మత్స్యపరిశ్రమల అభివృద్ధికి మరియు సుస్థిర సామాజిక, ఆర్థిక అభివృద్ధికి ముఖ్యంగా బడుగు, బలహీన వర్గాల ప్రజల ప్రయోజనాలను ఒక మానవ హక్కుల ప్రాతిపదికన సంరక్షించడంతో పాటు చిన్న తరహా మత్స్యపరిశ్రమలు, మత్స్య కార్మికులు,సంబంధిత కార్యకలాపాలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టడం ద్వారా ప్రస్తుత మరియు భవిష్యత్తు తరాల ప్రయోజనాలను కాపాడడానికి కూడా ఎంతో తోడ్పడతాయి. ఈ గైడ్ లైన్స్ ప్రవృత్తి రీత్యా స్వచ్ఛందమైనవి కావడం, పరిధి విషయంలో అంతర్జాతీయ స్థాయిని, ముఖ్యంగా అభివృద్ధి చెందుతున్న దేశాలపై ప్రత్యేక శ్రద్ధను కలిగి వుండడం ఎంతో గమనార్హం.

ISBN 978-93-8082-42-8